THE ANDHRA PATRIKA, MADRAS.

శ్రీ మ ద్భ గ వ ద్గీ త
పంచమ ముద్రణము వెల రు 4-0-0 పోస్టేజి రు. 0-2-0
వ్యా ఖ్యా త
శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO

తె లు గు మె రు పు లు
గ్రం థ క ర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- కేవలం ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1

Regd No M 1118 | సంపుటం 37 సంచిక నెం 89 వికృతి సం॥ అధికాషాఢ శు॥ త్రయోదశి బుధవారం 28 6-1950 | విడిపత్రిక వెల 1 అణా

దక్షిణ కొరియా రాజధానిలో ఉత్తర కొరియా సేనల ప్రవేశం

సింగ్మన్ రీ ప్రభుత్వం సేవూల్ నుంచి పలాయనమైనట్లు ధ్రువపడ నివార్త: రీ ఖండన

వీధివీధిన యుద్ధానికి సిద్ధపడాలని దక్షిణ కొరియా ప్రధాని ఉద్బోధ

లండన్, జూన్ 27 ఉత్తరకొరియా సైన్యాలు దక్షిణకొరియా రాజధాని సెవూల్‌లో ప్రవేశించినట్లు టోకియో చేరినవార్తలవల్ల తెలియవచ్చింది

ఉత్తరకొరియా సాయుధ కవచసైన్యాలు ఉదయం 9-30 గంటలనుండీ, దక్షిణకొరియా రాజధానిలో ప్రవేశించడం మొదలుపెట్టినవని మిత్రమండలి సర్వసేనాని జనరల్ మెకార్థర్, ఈ వార్తలు చేరకమునుపే ప్రకటన చేశారు

శత్రుసైన్యాల ధాటికి నిలువలేక దక్షిణకొరియా ప్రభుత్వం, సెవూల్‌కు ఆగ్నేయదిశగా 140 మైళ్ల దూరంలోఉన్న తెగూకు వెళ్లినట్లు తెలియవచ్చింది

ఉత్తరకొరియా టాంకు దళాలు సేవూల్‌లోప్రవేశించినవని మాస్కో రేడియో వెల్లడించినట్లు, న్యూయార్క్‌లోని నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ నేటి రాత్రి ప్రకటించింది.

దక్షిణకొరియా ప్రధానమంత్రి రక్షణమంత్రి అయిన షింసుంగ్ మో, రాజధాని నగరంలో వీధి వీధినా శత్రుసైన్యాలతో తలపడి పోరాటం సాగించండని యీరాత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

సెవూల్‌లోనూ, సమీపంలో ఉన్న ఇంచాన్ రేవుపటణంలోనూ పోరాటం సాగుతున్నట్లు తెలుస్తున్నది. సేవూల్‌నుంచి దక్షిణంగా చుంగూకు పోయే 70 మైళ్ల రోడ్డుమీద దక్షిణకొరియా సేనలు తుడిచిపెడుతున్నట్లు గూడా తెలుస్తున్నది.

రష్యన్ విమానధ్వంసం

కొరియానుండి అమెరికన్ పౌరులను జపానుకు చేరవేస్తున్న అమెరికన్ విమానాన్ని ఒక రష్యన్ యాక్ యుద్ధవిమానం అడ్డగించగా, అమెరికన్ విమానం రష్యన్ విమానాన్ని కాల్చివేసిందనీ, మెకార్థర్ కార్యాలయం ప్రకటించింది

అమెరికన్ పౌరులను జపానుకు చేరవేసే సమయంలో, ఆకాశంలో చాలా రష్యన్ యాక్ యుద్ధవిమానాలు విహరిస్తూనే ఉన్నవి, కాని అవి అమెరికన్ విమానాలను అడ్డగించలేదట

దక్షిణకొరియానుండి విమాన కోనకులు, దక్షిణ జపానులో ఒక విమానాశ్రయంలో దిగారని అక్కడినుండి 10 అమెరికన్ యుద్ధ విమానాలను దక్షిణకొరియాకు తీసుకొని బడ్డారని, బహుశః యీ పాటికే ఆ విమానాలు దక్షిణకొరియా చేరిఉండవచ్చునని, మెకార్థర్ ప్రకటనలో తెలియజేయబడింది.

6 వ పేజీ చూడుడు

రాజధానిపై అమెరికా రష్యా విమానయుద్ధం

సేవూల్, జూన్ 26 అమెరికన్ మస్టాంగ్ యుద్ధ విమానానికి, రష్యన్ యాక్ యుద్ధ విమానానికి, సేవూల్ పైగా ఆకాశంలో, యీ మధ్యాహ్నం హోరాహోరీ యుద్ధం జరిగింది

రెండు యాక్ యుద్ధ విమానాలు, ఆకాశంలో శత్రువుపైగ దక్షిణ కొరియా విమానాలు వెంటపడి వాటిని తరిమివేశాయని, రష్యన్ విమానాలు కింపో, యూటోలో విమానాశ్రయాలపై దాడికి వచ్చినవని తెలియవచ్చింది దక్షిణకొరియా కొసన్న పూసాన్, పకోయోట్ రేవులపై ఉత్తర కొరియా విమానాలు దెబ్బతీసినవట.

కొరియా సమస్యపై ఐక్యరాజ్య సమితి బాధ్యత

మండలి తీర్మానానికి బ్రిటన్ ఆమోదం: మన్సులో ప్రధాని అట్లీ ప్రకటన

లండను, జూను 26 బ్రిటిషు ప్రధాని క్లిమెంట్ అట్లీ, కొరియాలో శాంతిభంగం కలిగినందుకు బ్రిటిషు ప్రభుత్వం చాలా విచారిస్తున్నదని నేడు కామన్స్‌సభలో అన్నాడు.

కొరియాపై ఐక్యరాజ్యసమితికి ప్రత్యేక బాధ్యతఉన్నది ఈ సమయాన అక్కడ ఒక ఐక్యరాజ్య కమిషను పనిచేస్తున్నది. బ్రిటిషు ప్రభుత్వం భద్రతామండలి తీర్మానాన్ని ఆమోదిస్తూ, అందరూ దానిననుసరించాలని కోరుతున్నది, అని అట్లీ, దర్శిలు ప్రశ్నకు సమాధానం చెప్పాడు.

భద్రతామండలిలో రష్యా పాల్గొనడం లేదు కనుక బ్రిటిషు ప్రధాని రష్యాతో ఐక్యరాజ్య ప్రధాన కార్యదర్శిద్వారా సంప్రదింపులు చేయడానికి ఇతర మార్గాలాలోచిస్తారా అని ఫెన్నర్ బ్రాక్వే (లేబరు) అడగగా, ఇది రష్యాతో జర్పించే సమస్యకాదనీ, భద్రతామండలి జర్పించే సమస్యఅనీ, ఉత్తర దక్షిణ కొరియాలమధ్య ఏర్పడిన పరిస్థితి అని అట్లీ తెలిపాడు

సేవూలులో బ్రిటనకు కాన్సులు మాత్రమే లున్నాడనీ, ఆయనద్వారా ప్రభుత్వానికి వార్తలు అందుతున్నవనీ, మరొక ప్రశ్నకు అట్లీ సమాధానంగా చెప్పాడు.

భద్రతామండలి తీర్మానాన్ని ఉత్తర కొరియా ప్రభుత్వం ఆమోదించకపోతే ఉత్తర కొరియా రాజధానిపై అణువుబాంబు వేయుమని ఐక్యరాజ్య సమితిలోని బ్రిటిషు ప్రతినిధ్వారా అడిగిస్తారా అని పీటర్ రాబర్ట్సన్ లిబ్రల్ శ్వేతపత్రపు ప్రతినిధి అడగగా సభ్యులు విరగబడినవ్వుతూ కేకలువేశారు

అధ్యక్షుడు ఈ ప్రశ్నను ఆమోదించలేదు

బ్రిటిష్ విదేశాంగ శాఖ ఆందోళన

లండన్, జూన్ 27 ఉత్తర కొరియ సైన్యాలు ఒకవైపునుంచి పురోగమించినప్పుడు కమ్యూనిస్టు పంచమాంగదళాలు ఆ అదను చూసుకొని రెండవ వైపునుంచి తిరగబడుటలే దీయవచ్చునని ఈ విధంగా దక్షిణ కొరియన్ సైన్యాలు గండగత్తెరలో చిక్కుకునే ప్రమాదం ఉన్నదనీ, విదేశాంగ కార్యాలయనిపుణులు ఆందోళన పడుతున్నారు

1949 జూలైలో అమెరికన్ సైన్యాలు కొరియా విడిచి వెళ్లిపోయింది లగాయతూ ఇంతవరకు 20 లక్షలమంది రాజకీయ శరణార్థులు దక్షిణ కొరియాలో ప్రవేశించారు, వారిలో కమ్యూనిస్టు శిక్షితులైన కొందరీకులు

6 వ పేజీ చూడుడు

కేంద్రప్రభుత్వంలో మంత్రిగా నియమితులైన శ్రీ మాగంటి రాజగోపాలాచారిగారు ఢిల్లీకి ప్రయాణమయ్యే సందు, ఉదకమండలానికి వెళ్లినట్లు ఇటీవలి వార్త —శంకర్స్ వీక్లీ

జూన్ 8న రాజాజీ పదవీ స్వీకారం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 27 శ్రీ సి రాజగోపాలాచారిగారు జులై 8వ తేదీ ప్రాంతాల న్యూఢిల్లీ రచ్చి అధికార స్వీకారం చేస్తారని తెలుస్తున్నది.

కొరియాస్థితి భారత ప్రభుత్వ నిరీక్షణ

న్యూఢిల్లీ, జూన్ 26 ఐక్యరాజ్య కొరియా కమిషనులోని ఇండియా ప్రతినిధి అయిన డా॥ అనూక్‌సింగ్ బుధవారం కొరియా పరిస్థితిని గురించిన వార్తలకోసం ఇండియా ప్రభుత్వం ఎదురుచూస్తున్నట్లు తెలుస్తున్నది

ఇక్కడ తెలిసినంతవరకు ఇద్దరు భారతీయులున్నారు. రెండవ వారు కొండపి

'భద్రతామండలి తీర్మానం అమలు గాకపోవచ్చు'

సమితికి కొరియా కమిషన్ నివేదిక

లేక్‌సక్సెస్, జూను 26 సేవూల్ పరిస్థితి కేవలం ఉంటేదీ చెప్పజాధ్యం కాదనీ, భద్రతామండలిచేసిన తీర్మానం కేవలం కాగితపు తీర్మానం అయిపోవచ్చునని కొరియను కేంద్ర ఐక్యరాజ్య కార్యాలయాని కేబిల్ ద్వారా తెలిపారు

ఉత్తర కొరియను అపురోగమనంవల్ల ప్రమాదకర పరిస్థితి ఏర్పడి అది క్షీణించే అవకాశాలు ఏర్పడినవి కమిషను వారి పూర్వాన భవాన్ని బట్టి ఇప్పుడన్న పరిస్థితిలో ఉత్తరకొరియావారు భద్రతామండలి తీర్మానాన్నిగాని, కమిషనువారిసహాయాన్నిగాని ఖాతరుచెయ్యరు అందుచేత భద్రతామండలివారు, తక్షణమధ్యవర్తిత్వానికి ఉత్తర దక్షిణకొరియాలను ఒప్పించడానికిగాని, సభ్య ప్రభుత్వాలు వెంటనే మధ్యవర్తిత్వం సాగించడానికిగాని ప్రయత్నాలు సాగించాలని కొరియను కమిషను సూచించింది.

కమిషనువారు ఐక్యరాజ్యప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీకి, సేవూల్‌లోనే ఉండగలమనీ ఇప్పుడు జరుగుతున్న తీవ్రచర్యలు కొద్దిరోజులలో మగిసి, యుద్ధవిరమణకుగాని, ఉత్తర కొరియా బలాల ఉపసంహరణకుగాని అవకాశం లేకుండాపోయి, ఈనూచనలు చేసిన భద్రతామండలి తీర్మానం కాగితపు తీర్మానం కావచ్చునని తెలిపారు

'కొరియాలో శాంతిసాధనకు మండలిని బలపరుస్తాం'

ఆయుధాల సప్లయి: ట్రూమన్ వివరణ

వాషింగ్టను, జూను 26 కొరియాలో చెలరేగిన తీవ్ర అశాంతిని తుదముట్టించడానికి భద్రతామండలి చేసే యత్నాలను అమెరికా చురుకుగా బలపరుస్తుందంటూ నేడు అధ్యక్షుడు ట్రూమను ప్రకటన చేశాడు

ప్రభుత్వ భవనంనుంచి చేయబడిన ట్రూమను ప్రకటన ఈ విధంగా చెబుతున్నది

"ఉత్తర కొరియా బలాల అక్రమ చర్యపట్ల మాకుగల విచారాన్నీ, కొరియా ప్రజలపట్ల మాకుగల సానుభూతినీ కొరియాలోని అమెరికనుల సహకార చర్యలు నిరూపిస్తున్నవి పరస్పర రక్షణసహాయ కార్యక్రమం కింద పంపదగిన సహాయం త్వరగా పంపడానికి యత్నాలుకూడా జరుగుతున్నవి

"ఈ దురాక్రమణకు బాధ్యులైనవారు, ప్రపంచశాంతికి భంగం కలిగించే ఇట్టి చర్యలను అమెరికా ప్రభుత్వం సహించదని తెలుసుకోవాలి ఐక్యరాజ్య ప్రణాళికను బలపరిచే దేశాలు, బుద్ధిపూర్వకంగా చేయబడే శాంతి భంగాన్ని సహించవు

"భద్రతామండలి తీర్మానానుసారం శాంతి భంగాన్ని అంతమొందించడానికి భద్రతామండలిచేసే చర్యలను అమెరికా చురుకుగా బలపరుస్తుంది"

కొరియా సమస్యలో నిమగ్నుడై ఉండి ట్రూమను నే డెవరినీ చూడడంలేదు ఆయన నేడు కొరియా పరిస్థితిని గురించి డీన్ ఎచిసన్‌తోనూ, రక్షణశాఖా కార్యదర్శితోనూ జాన్సన్‌తోనూ, ఇతర అధికారులతోనూ చర్చిస్తాడు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతివిద్వేష విధానంపట్ల వేనకు వేలమంది యూరపియ నేతరుల తీవ్ర అసమ్మతి

జోహాన్స్‌బర్గ్, జూన్ 26 దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వ జాతివిద్వేష విధానమునకు అసమ్మతి తెలుపుటకుగాను ఐరోపీయేతరులు వేలాదిగా పనులుమానుటచేత నేడు ఎలిజబత్ రేవులో పనిపాటలు స్తంభించిపోయెను ఈ హార్బరులో పనిచేయు అనేక వందల పనివారిలో 9 మంది మాత్రమే పనులలోకి వచ్చిరి తిరిగి యిండ్లకు వెళ్ళవలసినదిగా వారు కోరబడిరి రైల్వే పనివారిలో దాదాపు ముప్పాతిక వంతులు ఐరోపీయేతరులు సమ్మెచేసిరి కొద్దిమంది పనివారు యెట్టులో రైళ్ళు నడుపగలిగిరి

జోహాన్స్‌బర్గ్ ప్రాంతము లోను, యూనియను యితర భాగములలోను నేటి దినమును దుఃఖదినముగా పరిగణించ లేనను ఆదేశమును కొద్దిమంది మాత్రమే పాలించిరి జోహాన్స్‌బర్గ్ ప్రాంతములో అక్కడక్కడ కొట్లాట జరిగినట్లు తెలిసినది ఇతర భాగములలో కొట్లాటలు జరిగినట్లు తెలియలేదు ఆఫ్రికన్ పట్టణమను న్యూక్లేర్‌లో నేటి ఉదయము ఒక చైనీస్ దుకాణమును తులచెరి పాఠశాలకు వెళ్ళుచున్న బాలురను ఐరోపీయేతరులు

8 వ పేజీ చూడుడు

'మేము కోరేది సేవకాదు సత్వరాయుధ సహాయం'

దక్షిణ కొరియా రాయబారి విజ్ఞాపన

వాషింగ్టన్, జూను26 వాషింగ్టనులోని కొరియా రాయబారి డా॥ జాన్ మ్యూన్‌చాంగ్, ఉత్తర కొరియా దాడి నెదుర్కొనడానికి దక్షిణ కొరియా అమెరికను సైనికులను కోరడంలేదని, ఆయుధాలు మాత్రమేకోరుతున్నదనీఅన్నాడు

ఆయన ప్రభుత్వ భవనంలో అధ్యక్షుడు ట్రూమను, డీన్ ఎచిసనను చూసిన అనంతరం, సి. టి బి కాయిటరు విలేఖరితో ఈ విధంగా చెప్పాడు.

"యుద్ధం సాగించడానికి అధికమైన ఆయుధాలు కోరాము మాకు సైనిక అవసరం లేదు మేమేయుద్ధం చేస్తాం కాని యుద్ధంచేసే ఆయుధాలు కావాలి కొరియాకు పెద్దఫిరంగి

8 వ పేజీ చూడుడు

జేస

ఈ గడియారం డిజైను, పనితనముయొక్క మంచి సమ్మేళనమునకు ఎల్లప్పుడు పేరుగాంచినది
లేడీ డాక్టర్లకు, నర్సులకు, మంత్రసానులకు
ఆదర్శమైన గడియారం
దృఢమైనది
గట్టిది
అందమైనది
నమ్మకమైనది

పరిగా బొమ్మలోమాదిరి ఆల్ ప్రూఫ్ 8½", 20 మైక్రోన్సు
రోల్డుగోల్డు, స్టీల్‌బ్యాక్, హైప్రిసిషన్ లివర్ మూవెంటు
17 జ్యాయల్సు సెంటర్ సెకండ్‌తో రు 185/-
పోస్టేజి, ప్యాకింగు, అమ్మకంపన్ను వేరు

3 సంవత్సరములు గ్యారంటి

జలాల్ & సన్సు

స్టేట్సుతో సహా, మద్రాసు రాష్ట్రములో సైమా వాచీలకు, టైంపీసులకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
హెడ్ ఆఫీసు 46 రటకా బజారు, మద్రాసు
బ్రాంచి అబిడ్‌రోడ్డు, హైదరాబాద్ (డక్కన్)

గంటల పంచాంగం

వికృతి సం॥ అధికాషాఢ శు॥ త్రయో॥
1950 సం॥ జూన్ 28 బుధవారం
బు॥ త్రయో॥ ఉ 7 58 వరకు ఏప్యా శ్రే 4-39
త్యే రా 2-12 వ భ 9-45 ల 11-11 వ
శు॥ పూర్ణిమ జూన్ 29 గురువారం
గు॥ పూర్ణిమ రా 1 28 మూ రా 11-50 తర్వాత
ప 9 25 ల 10-51 వ

ఆంధ్రపత్రిక
వికృతి సం॥ అధికాషాఢ శు॥ త్రయో॥
బుధవారం

భద్రతామండలి బాధత

రష్యా అణ్వస్త్రములను తయారుచేయ కలుగుటకు పూర్వమే అమెరికా రష్యాను జయించివలెనని అందోళన చేసిన రిపబ్లికన్ పక్షమే నేడు దక్షిణ కొరియా సంరక్షణకు అమెరికా యుద్ధము సకు దిగనవసరములేదని హెచ్చరించుచున్నది. దక్షిణ కొరియా ప్రభుత్వమును నిలుపుటకు గత మూడు సంవత్సరములుగ కోట్లకొలది డాలరులను ఖర్చుచేసిన అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ అయినను సిగ్మన్‌రీ ప్రభుత్వమును కాపాడుటకు అమెరికా, అవసరమైన, రష్యాతో యుద్ధమునకు తిగగలదని ప్రకటింపలేక పోయెను కొరియా అంతర్యుద్ధమును పరిసమాప్తము చేయుటకు భద్రతామండలి తీసుకొనుచర్యలు ఫలప్రదమగుటకు అమెరికా సంపూర్ణముగ తోడ్పడగలదని మాత్రమే ట్రూమన్ ప్రకటింపకలిగెను భద్రతామండలి చేయకలిగినది శూన్యమని అమెరికా అధ్యక్షునకైనను తెలియక పోలేదు గ్రీస్‌లో కమ్యూనిస్టు తిరుగుబాటుదారులకు పరినరకమ్యూనిస్టు రాజ్యములు చేయుచుండిన సహాయమును ఐక్యరాజ్యసమితి ఎంత వరకు, ఆపుచేయకలిగినది? ఉత్తర కొరియా సమితి కొరియన్ కమిషన్‌ను బహిష్కరించినపుడు, కమిషన్ సభ్యులను ఉత్తర కొరియాలో ప్రవేశింప నివ్వనపుడు భద్రతామండలి ఏమిచేయకలిగినది? సోవియట్ రష్యా సమితి ఉపసంఘ సమావేశములను అన్నింటిని బహిష్కరించి, తన ప్రతినిధులు హాజరుగాలేక సమితి ఎట్టి నిర్ణయములను చేసినప్పటికిని తాను పాటింపనని స్పష్టము చేసినను 'భద్రతామండలి ఏమిచేయ కల్గినది?

భద్రతామండలిగాని, ఐక్యరాజ్యసమితిగాని వాస్తవిక దృష్టిని ప్రదర్శించి కొరియా అంతర్యుద్ధము విషయమున వ్యవహరింపక పోయిన ఈ చరిత్రే జర్మనీయందు పునరావృత్తము కావచ్చును, రష్యా సమితి నుండి నిష్క్రమింపవచ్చును అబిసీనియాపై ఇటలీ దండెత్తినపుడు అప్పటి నానాజాతి సమితి ఇటలీపై జరిపిన చర్యలు ఎంతప్రయోజనకరమైనవో నేడు, ఉత్తర కొరియాపై ఐక్యరాజ్యసమితి తీసుకొను చర్యలును అంత ప్రయోజనకరమే కాగలవు

భద్రతామండలి అమెరికా అభిమతము ప్రకారము ప్రవర్తించి ఉత్తర కొరియాపై త్వరపడి ఎట్టి చర్యలు తీసుకొన్నప్పటికిని అందువలన కొరియా సమస్య పరిష్కారముగాదు సరిగదా భద్రతామండలి, ఐక్యరాజ్యసమితి ఉనికికే ముప్పు వాటిల్లగలదు ఆ పరిస్థితి తృతీయప్రపంచసంగ్రామమునకే దారితీయగలదు చైనా అంతర్యుద్ధము విషయములో ఐక్యరాజ్యసమితి ఎట్టివిధానమును అనుసరించెనో కొరియా అంతర్యుద్ధము విషయమునకూడ అట్టి విధానమునే అనుసరించుట ఐక్యరాజ్యసమితికిని, ప్రపంచమునకు కూడ శ్రేయస్కరము కాని అట్టి విధానమును అనుసరించుటకు భద్రతామండలికి తారతులేదు అందుకు సంబంధించిన నిర్ణయములను అమలుజరుపుటకు తగినశక్తిలేదు కొరియా అంతర్యుద్ధము సమితికి కఠినపరీక్ష దీనిఫలితములపైననే ప్రపంచ భవిష్యత్తు ఆధారపడి యున్నది

పరంగల్ జిల్లాలో శాంతి, భద్రతల స్థితి

ఇద్దరు విద్రోహుల మరణం, 20 మంది అరెస్టు

(స్వకీయ విలేఖరి)

వరంగల్ జూన్ 24 వరంగల్ జిల్లాలో గడచిన 15 దినాలలో ఇద్దరు బందిపోటు దొంగలని పోలీసులు వధించి, మరొక 20 మందిని అరెస్టు చేశారని ఇక్కడికి వార్తలు తెచ్చాయి

దుండగుల భయస్థ నివాస స్థలాలను, ఆరక్షాలను గాలించగా తుపాకీలు, మందుగుండు నిషిద్ధసాహిత్యం దొరికాయి. వరంగల్ జిల్లా దక్షిణభాగానికి "సర్వాధిపతి" అయిన చక్రపాణి అనే పేరుకలిగిన బందిపోట్లనాయకుని ఆజ్ఞాపం మేరకు పట్టుకోబడిన ఒక చిట్ఠా పుస్తకాన్ని పరిశీలించగా, అతని అనుచరులు ఒక నెలలో 90 నేలరూ విలువైన సొమ్మును దొంగతనంగా సైతేనేమి, బలాత్కారపు చందాల రూపంగా సైతేనేమి సేకరించారని బయటపడింది

నిద్రోహులను, వారి వాయకులను పోలీసులకు పట్టి యిచ్చుటంలో గ్రామస్థులు అధికారులతో పూర్తిగా సహకరిస్తున్నారు దుండగులు ఎటూదిక్కుతోచక, అతిసీ చంగాస్త్రులు, శరీరులమీద తమ బలం ప్రయోగిస్తూ, హత్యలకు మానభంగాలకు పూనుకుంటున్నారని కూడా తెలుస్తున్నది

జిల్లా పౌరపరిపాలకుడు ఇటీవల కల్లోల ప్రాంతాల్లో పర్యటించి, గ్రామస్థులకు స్థైర్యం కలిగిస్తూ, కమ్యూనిస్టుల వక్రమార్గంలో ప్రభుత్వానికి తోడ్పడుడని ఉద్బోధించారు కొన్ని కుటుంబాల్లో హతులైన వారి దహన క్రియలకు నిమిత్తం ఆయన కొన్నిటికి నిధులు ఇచ్చారు మరికొందరికి కుటుంబాలకు నెలనెలా భృతి యిచ్చే ఏర్పాట్లు చేశారు

హైద్రాబాదులో పౌర హక్కులకు భంగం

ప్రభుత్వచర్యలను ఎదిరించటానికి సోషలిస్టుపార్టీ ఆలోచన

సికింద్రాబాదు, జూన్ 25 హైద్రాబాదు సోషలిస్టుపార్టీ కార్యవర్గం నిన్న నిక్కడ బియస్ మహదేవ్ సింగ్ అధ్యక్షతను సమావేశమై పంథొమ్మిదిలో ప్రభుత్వాధికారులు సోషలిస్టు కార్యకర్తలను నిర్బంధిస్తూ, అనవసరంగా వారిపై ఉపన్యాస నిషేధాలు, స్థలనిర్బంధ ఆజ్ఞలు జారీచేస్తూ, పౌరహక్కులను అణచివేయటాన్ని గూర్చి చర్చించారు

కార్యవర్గ సభ్యుడు సిద్దిరామప్ప పేరు కోరినమీదట అతడుతనవైగల ఉపన్యాసనిషేధ స్థలనిర్బంధాజ్ఞలను ధిక్కరించవలసిందని కార్యవర్గం ఆదేశించింది ప్రభుత్వంపౌరహక్కులను అణచివేసిన సందర్భాలలో జిల్లా సోషలిస్టు సంఘాలు తమంతటతామే అట్టిచర్యలకు ప్రతిఘటించవలసిందిగా కూడా కార్యవర్గం ఆదేశించింది

కమ్యూనిస్టులతో సహకరిస్తున్నారనే ఆరోపణమీద గ్రామస్థులను పోలీసులుబాధిస్తున్నారనే విషయాన్ని పరిశీలించటానికి ఇద్దరుతాలూకాకు వెళ్ళవలసిందని కార్యవర్గం తెలంగాణా సోషలిస్టు కార్యదర్శి వాజేసింగిని పోలీసుఅత్యాచారాల పేరుతో కొటానికొక పథకాన్ని తయారుచేయవలసిందిగా కూడా ఆ కార్యదర్శిని కోరింది

కైత్వారీ, కొద్దారీచట్టమును దర్శించి, కౌలుదారులను భారీఎత్తున తొలగించే సందర్భాల పేరుతో కొటానికి సోషలిస్టుసంఘాలు సిద్ధంగా వుండాలని కార్యవర్గం ఆదేశించింది

అదిలాబాదు సోషలిస్టు నాయకుని అరెస్టు

సికింద్రాబాదు, జూన్ 25 అదిలాబాదు జిల్లా కిసాన్ పంచాయిత్ అధ్యక్షుడు, జిల్లా సోషలిస్టు పార్టీ కార్యవర్గ సభ్యుడు అయిన నిత్యశాస్త్రను పోలీసులరెస్టు చేశారని ఇక్కడి సోషలిస్టు పార్టీ కార్యాలయానికి ఒక వార్త వచ్చింది

సోషలిస్టు పార్టీ అర్గనైజర్లు మధుకూదణ, జి బాబూరావుగార్లు ఉపన్యాసాలు ప్రకటనలు చేయరాదని నిషేధాజ్ఞలను అధికారులు జారీ చేశారని మరోవార్త తెలుపుతున్నది

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, జూన్ 25: జూన్ 24 వతేది ఉదయానికి కృష్ణానది నీటిమట్టం 2.8 అడుగులున్నది.

విండ్సర్ ఆత్మకథ: 31

"ఉదారంగా ఉండడం రాజుల లక్షణం గాని, రాజకీయవేత్తల లక్షణం గాదు"

బ్రిటిష్ ప్రధానమంత్రి బాల్‌డ్విన్ మనస్తత్వంపై అష్టమ ఎడ్వర్డ్ అభిప్రాయం

విండ్సర్ ఆత్మకథ

ఈ వ్యాసావళి సర్వస్వామ్య సంకలితము పూర్తిగ గాని కొన్నిభాగములనుగాని పునర్ముద్రింప వీలులేదు. 'టైమ్స్'తో జరిగిన ప్రత్యేకఏర్పాటుద్వారా తెనుగున ఈ వ్యాసావళిని ఆంధ్ర పత్రిక ప్రచురించుచున్నది.

గారుఆయన్నే తన అనంతరం రాజును చేయ కలిగితిని కూడా కోరి వున్నారు ఆయనకు తమయనకు చిన్నతనమంచీ ఎంతో స్నేహం ఈ రాజ్యభారాన్ని తన ఈ సోదరుడు వహించి, నిర్వహించ గలడని రాజుగారికి గట్టినిశ్చయం వుండి అని చాల్డ్విన్ తన ఉపన్యాసంలో పేర్కొన్నాడు కాని వారెండో కోరికను ఆయన తృణీకరించాడు. నేను అమెనగూర్చి చెప్పమన్నమాటలను స్వీకారణం చేత చెప్పలేక పోయినాడో నాకు అప్పుడు అర్థంకాలేదు, ఇప్పుడు అంతకన్నా అర్థ కాకపడం లేదు

కాగితాన్ని బాల్డ్విన్‌కు పంపిస్తూ ఇంకో విషయాన్ని గూర్చి ఆయనకు తెలియచెప్పించాను నేను సింహాసనమ్మీదికి ఆయన తరువాత బ్రిటిష్ ప్రజలకు రేడియోద్వారా నేను చేరాన్ని వదిలిపోయేముందు ప్రేమ పూరస్వరంగా కొండుమాటలు చెప్పదలచుకున్నాను కలుపుకోవేసాను. ఈ మాటలు చెప్పటానికి నాకు ఇక ఆయన అనుమతి అవసరం రాజుగావుంటే, నేను ఏదిమాట్లాడాలి, ఏది అక్కరలేదు, అయినా నిర్ణయించి, అందుకు ఇచ్చాడని ఆరోజల్లో కాన్నిపుకార్లు బయలు దేరాయి నిజం ఏమిటంటే, నేను వ్రాసిన కాగితాన్ని ఆయన దిద్దివేట్టాడు. నేనుచేర్చి నంచి ఎట్లాగూ వెళ్లిపోతున్నాను గాబట్టి, బర్టిల్‌తోగూడా చెప్పిపోతానని, ఆయన్ను కోటకురావలసిందిగా ఆహ్వానించాను మేమిద్దరం కలిసి భోజనం చేశాము. బర్టిల్ ఇకవెళ్లి పోతాడనగా, ఈ ఉపన్యాసం పాఠాన్ని ఆయనకు చూపించాను ఆయన దాన్ని అమూలాగ్రం చదివాడు కొన్ని మంచి సూచనలు కూడా అయినా ఉపన్యాసంలో వుంటాయి వున్నాయి వాటిముఖం చూడగానే అవి అర్థమై మాటలని స్పష్టంగా బోధపడిపోతుంది అయితే అటువంటి ఒకటో రెండోకన్నా ఆ ఉపన్యాసంలో ఎక్కువలేవు

నేను నిద్దరం ఇట్లా మాట్లాడుకుంటూ వుండగానే పార్లమెంటులో జరుగుతున్న కర్రకొండ యుద్ధాన్ని అయిపోయింది ఇక నేను రాజుగారు వారాచరికం అంతమైపోయింది. నేను బర్టిల్‌వంక చూచాను. అతని కళ్ళలో నీళ్లు కదలాడుతున్నట్లుగా నిల్చివున్నాయి ఒక చేతిలో టోపీ, మరో చేతిలో కర్ర, ఆ నిగ్రహం ఇప్పటికిగూడా కొనసాగుతున్నట్లుగా వుండిపోయింది. ఆ క్షణంలో అతని మనస్సు ఏదో అయివుంటుంది. నా కడిలోంచి బయటికిపోతూ, చేతిక్రిందే పేలమీద కాళ్లు వాయిస్తూ, ఆంగ్లోమూర్స్‌లో ఒకటవ ఛార్లెస్ ఉరినిగూర్చి వ్రాసిన గ్రంథంలోని రెండు పాదాలను తన లో తానే చదువుకుంటూ పోయాడు ఆ వాక్యాలు ఇవి అతడు చేసిన పాంట్లో అనుచితమైంది ఏమీలేదు నీచమైన పనికి అతడు దిగలేదు.

ఆ సాయంత్రం డేర్టీ నా శత్రువు తప్పాడు అప్పుడు నేను ప్రయాణ సన్నాహంలో వుండి, సామానులన్నీ భద్రపరుస్తున్నాను అతడు కాపడంమాంచి, పాతూ ఉలి ఒక తూలాన్ పట్టి, మూర్ఖపెట్టి కలుపుకోవాలను, పెట్టి పిగ్గిని అని అదిపరకే ఒకసారి చెప్పాను ఇప్పుడు పన్నుమాంచి మరీ నిర్దుపడ్డాడు. నిజానికి ఇండులో నిర్గు పడకలసిన అవసరం ఏమీ లేదు అతనిలో చాలా మంచి లక్షణాలు వున్నాయి రాజు కాదగిన గుణగణాలు వున్నాయి అట్టి సమ్మకంలోనే, నీకు ఈ రాజభార్యాన్ని నిర్వహించడం ఏమంత కష్టంకాదు అన్నాను నీకు అన్ని సంగతులు తెలుసు ఒకర్లు నీకు చెప్పకలసిన పనేమీ లేదు అతనికి ఇవ్వాళ్ల నీ ఉపన్యాసం పాఠాన్ని చదివింది. అదికతకు సభాపరికి గూడా ఇప్పుడు పోయింది అన్నాను

ఉద్రిక్త పరిస్థితులలో పార్టీకిఎంత పెద్దపేరున్నా మాటలాడు నేను దేశంనుంచి వెళ్లిపోవడమే తప్ప అతని మనస్సుకు కష్టాన్ని కల్గించింది ఆ విషయం చెప్పాలనుకుంటూ గాని చెప్పలేక పోతున్నాడు. అసలు అతడు చెప్పకుండానే అతని మనస్సులో ఏమి వుందో నాకు తెలిసిపోయింది నా యీ నిష్క్రమణం అతనికి వ్యథ కల్గిస్తున్నది అంతమాత్రంచేత పార్టీ ఉచితాభిప్రాయం లేదనేందుకు వీలులేదు. మనిషి మహా నిజాయితీపరుడు. అందుచేత ఎట్లాగో మాట పెద్దుకొని, "డేవిడ్! ఇకనుంచి నిన్ను ఏమని అనాలో ఏమన్నా అలోచించావా?" అన్నాడు. ఈ ప్రశ్న నాకు అర్థంకాన్ని కల్గించింది నాకు అట్టి ఆలోచన ఏదీ తోచలేదని చెప్పాను అంతా అయిపోయిన తరువాత విరహవేదనలో పని ఏమిటన్న ఆలోచనే నాకుతోచింది గాని, ఒకరాజు కొడుక్కి అటువంటి బిరుదాలు లేకుండావుండడం అసంభవమని నాకు తోచలేదు. పుట్టుకచేతనే నేను రాజకొడుకును. 'కింగ్ రాయల్ హైనెస్' ప్రిన్స్ ఎడ్వర్డును, అయినప్పుడు ఇప్పుడుఏమారాన పార్టీ ఈ విషయాన్నే ఆలోచించాడు రాజకొడుకుండు కాబట్టి యూక్కు ప్రభువు, వేల్స్ ప్రిన్సుగారి ప్రభువు, కార్న్ కెంటు ప్రభువు నేను రాజుగావున్నంత కాలం ఈ పేరుపలేక పోయింది. ఇప్పుడు అతనికి ఇదిఒకసమస్య అయిపోయింది. నన్ను ఏప్రభువును చెయ్యాలని పార్టీ ఆలోచించాడు విండ్సర్ ప్రభువు అంటే కానుంటుందని తట్టినట్లువుంది 'అయితే నిన్ను నేను విండ్సర్ ప్రభువును చేస్తాను నీకాబిరుదుఎట్లా వుంది' అన్నాడు

విండ్సర్ ప్రభువు!! బాగావుంది. అట్టి ధ్వనే నాకు కూడా వుంది. సరేనన్నాను.

తాను రాజ్యస్వీకారం చేసిన అనంతరం నన్ను విండ్సర్ ప్రభువుగా ప్రకటించడమే తన ప్రథమకర్తవ్యంగా గ్రహిస్తున్నానని పార్టీ అన్నాడు. కుప్రాద్దున్నే, ఆ ప్రకటనచేస్తాను అని చెప్పాడు.

వాల్టర్ మాంక్టన్ లండన్‌కు వెళ్ళాడు నేను వ్రాసిన ఉపన్యాసాన్ని ప్రభుత్వంవారికి చూపెట్టి కావలసిందిగా అయన్ను కోరాను. ఆయన వెళ్ళిఆపని ముగించుకొని భోజనంవేళకల్లా తిరిగివచ్చాడు. ఈ ఉపన్యాసంలో తన్ను గూర్చి కొంచెంబాగాచెప్పవలసిందని బాల్డ్విన్ వాల్టర్ మాంక్టన్‌కు కూడా చెప్పవలసిందిగా కోరాడు నన్నుకలుసుకొన్న ప్రతిసారీ తాను చాలవుదారంగా ప్రవర్తించినట్లు నేను చెబితే ఆయనచాలా సంతోషిస్తాడు తాను పార్లమెంటులో ఇచ్చిన ఉపన్యాసంలో ఒకటి రెండు మాటలు బాల్డ్విన్‌గూర్చి చెప్పమంటే బాల్డ్విన్ ఖాతరుచేయలేదు అనివిషయం నేనింకా మరిచిపోలేదు అయినా ఆయన ఇప్పుడు ఈ కోరిక కోరాడు ఆయన కోరికను నేను మన్నించవలచుకొన్నాను ఇటువంటి విషయాలలో అల్పంగా ప్రవర్తించడం మంచిదికాదనిపించింది ఇన్నిరి ధాలుగా ఊహించి ఆయన సూచనను నా ఉపన్యాసంలో చేర్చాను ఉదారంగా ఉండటం అనేది రాజుల లక్షణంగాని, రాజకీయవేత్తల లక్షణం ఎన్నడూ కాదు రాజులకు పదవులు అక్కరలేదు వారికి కావాలి ఈ ఒక్క విషయంలోనే వుండవలసిన కిటుకుఅంతా వుంది

ఆరాత్రి నేను రాయల్ లాడ్జిలో గడిపాను. మాటుటుంగుఅంతా మూర్చిని ఆరాత్రి అక్కడ భోజనంచేశాను. మర్నాడు ప్రొద్దున్నే విండ్సర్‌కోటకు పోవలసివుంది పన్ను తీసుకుపోవడానికి మాంక్టన్ కారుచేసుకు వచ్చాడు. ఆకోటలోంతా ఇప్పుడు చీకటి కోణంలాగా వుంది. కాలాలు వస్తే నే గాని దీపాలు వెలుగవు. నేను కోటద్వారాన్ని దాటుకొగానే, దుర్గ రక్షకులు నాకు ఎదురు

రు. నేటి మూడుదు

తియాతో మార్గాలద్వారా ఆ అధికారాన్ని సంపాయించుకోవలసిందని ఎవరు చెప్పగూడదు అట్లా చెప్పినవాళ్లకు విప్లవవ్యవహారం తెలియదనే కమ్యూనిస్టు అంటూ వుంటారు ఖర్మంచాలక ఏదో ఒక దేశంలో కమ్యూనిస్టుపార్టీకాని, ఇంకోపార్టీ విప్లవాన్ని ఏ శాంతియుతంగానో నడిపి, అధికారంలోకి వస్తుంది ఆ అధికారాన్ని చలాయించాలని అనుకుంటుంది అది విప్లవం లేదనీయవచ్చుగాని, అధికారాన్నిమాత్రం తన చేతుల్లో వుంచుకోగూడదు వుంచుకుంటా, అభివృద్ధి నిరోధకులలోనో, యుద్ధోన్మాదులలోనో చేరినట్లే అయిపోతుంది దాన్ని కమ్యూనిస్టుల పరంచేస్తేనేగాని, ఆ విప్లవం విప్లవం కాదు అందుకోసమే కమ్యూనిస్టులు అల్లర్లు చేస్తూ పుంటారు పోటీ ప్రభుత్వాలు పెట్టి "పుల్సు డెమాక్రసీ"లను నెలకొల్పుతూ వుంటారు వారిని కాదనేందుకు వీలులేదు ఎందుచేతనంటే ప్రజలు, అధికారం, శాంతి, మొదలైనవారి ఆస్తులు దేశంలో అల్లర్లు, ఈ గోల ఏమిటని, ఆత్రుత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భావించి వారిని ఏమన్నా చేసేందా, అది ప్రజలమీద యుద్ధం ప్రకటించడ మౌతుంది. వారిని విమర్శిస్తే ప్రజలకే విమర్శించడ మౌతుంది దీన్ని గూర్చి పాల్ రాబ్సన్ సంగీతాలు పాడుతాడు న్యూ టైమ్సు పత్రిక దబాయించి వ్రాస్తుంది మాస్కో రేడియో, మాస్కో పత్రికలు అసలు సత్యాన్నిగూర్చి ప్రచారం ప్రారంభిస్తాయి.

* * *

ఇదంతా తెలుసుకునో, తెలుసుకోకనో, మెస్సు నీ మధ్య ఆ గ్రేయ అనియాకు వెళ్లినప్పుడు జనపారిలాలో పెద్దలు కర్మంచాలక పోయినాడు ఇక మూడు నాయకా, కమ్యూనిస్టులు (మన దేశంలో కాదు ఇతరదేశాల్లో లెండి మనదేశంలో వీరు ప్రస్తుతం అజ్ఞాతవాసంలో వున్నారు) కమ్యూనిస్టు 'సింపతైజర్లో' గాక, మాస్కో పత్రికలవారుగూడా 'అసలు సత్యాన్ని' బట్టబయలుచేస్తూ, దుమ్మెత్తి పోయడానికి దిగారు ఆ సందర్భంలో న్యూ టైమ్సు అనే రష్యన్ పత్రిక ఏమివ్రాసిందో మాస్తే అసలు సత్యం అందరికి అర్థమైపోతుంది.

అంతా అయిపోయింది. ఇక మిగిలిందేమిటి? నేను, అవసరమైన కాగితాలమీద సంతకాలు చేస్తూ వీ, నేనే ఇంకా రాజుగా వుంటాను, ఈ రాజ్యభారాన్నికి నేనే అధికారి దముద్ర వేయాలి, ఈ రెండు పనులుమాత్రం మిగిలివున్నాయి ఇవి కూడ అలా కొనుదటినవి ఆంక్షే సంతకాలతో నా కాగితరికం అంతకైనట్లే అయినా, రాజుగా నా ఆమోద ముద్రతోగాని అది పూర్తికాదు.

మరుసారరవాడు ఈ పని కార్యాలు జరిగాయి. ఇందునిమిత్తం నా తమ్ముళ్లు మున్నగు కోటకువచ్చారు నాకు పాతులు ఈ కర్మకాండ జరిగినంతసేపు బాల్డ్విన్, చాల్టన్ మాంక్టన్, ఉలిక్ అలగ్జాండర్‌లు మాతోనే వున్నారు. ఇక్కడ కాగితం తరువాత మరో కాగితంమీద సంతకాలుచేయడం ప్రారంభించాను ఒక కాగితం ప్రధానమంత్రికి, మరొకటి ప్రభువులసభకు, ఇంకొకటి కామన్సుసభకు ఈ విధంగా మూడు కాగితాల మీద సంతకాలుచేశాను ఇంకా కొన్ని కాగితాలువున్నాయి అని అధినేతలకు, ఇండియాకున్నూ పోలసినవి. వాటిమీద గూడా సంతకాలు చేసాను ఆ తరువాత నా తమ్ముళ్లు ఆ కాగితాలన్నింటిమీద సాక్షి సంతకాలు చేసారు

ఆరోజు ముఖ్యమైన పని బాల్డ్విన్‌కు తనకిచ్చి యాన్నంతా గూర్చి పార్లమెంటులో ఉపన్యసించవలసి వుంది ఈతతంగం అంతలోనూ నాకు ఆయనకు శుద్ధగాజితిచిత్త సంభాషణలను వివరించే సందర్భం లో నాను, నీ విషయాన్ని నా గూర్చి ముఖ్యంగా పేర్కొనవలసి వుందేమో నన్ను అడగవలసిందిగా ఆయన మాంక్టన్‌ను కోరివున్నాడు మాంక్టన్ ఈ విషయం శెలియజేస్తూ సరికి నాకు చాలా ఆశ్చర్యం వేసింది. అంతివరకన్నా బాల్డ్విన్ మంచివాడే అనిపించింది ఆయన ఈ ఆలోచన చాలా బాగుంది దని మాంక్టన్‌తో అని, ఏవిషయాన్ని గూర్చి ముఖ్యంగా పేర్కొనవలసిందిగా ఆయన్ను కోరాలో ఆలోచించాను అటువంటి అంశాలు రెండుతలకు చెట్టాయి. వెంటనే కాగితం తీసుకుని ఆరెండు అంశాలను దానిమీద వ్రాసి వాల్టర్‌చేతికి ఇచ్చాను అని (1) పార్టీకి సంబంధించింది. నా తిరువాత రాజు కావలసిన వాడు, రాష్ట్ర రికపు బాధ్యతలను నిర్వహించవలసిన వాడు పార్టీ యే (2) వాలిస్‌కు సంబంధించింది మరాజ్యత్యాగ విషయంలో ఆమెపాత్ర ఎటువంటిదో, ఆమె ఎంతవిరాగిణిగా పనిచేసినదో వివరించవలసిందని కోరాను. చివరిదాకా గూడా ఆమె రాజుగారిని సింహాసనం త్యజించవద్దని చెబుతూనే వున్నదని, అందుకోసం తాను ఎంతత్యాగాలకైనా ఒడిగట్టడానికి సిద్ధపడిందని బ్రిటిష్‌ప్రజానీకానికి తెలియచేయవలసిందిగా ఆయన్ను అర్థించాను

బాల్డ్విన్ వాకొదుటి కోర్కెను మన్నించాడు. ఈ రాజుగారి అనంతరం యూక్కు ప్రభువు మనకు రాజుకావలసివున్నారు. రాజు కుమారుడు ఈ పద్దతి అన్ని జిల్లాల్లోను వీర్వాడాయి అంటేఅన్ని జిల్లాల్లోను అధికారంలోకి వచ్చి వుంది కాబట్టి, ఆ అధికారానికి సిద్ధపైనవారులు, వీళ్ళ గాబట్టి ఈ పార్టీలన్నీ ఏర్పడ్డాయి ఆ అధికారం ఇంకో వాళ్ల చేతుల్లో వుండటం వారికి గిట్టదు అది తమది కాబట్టి తమ సహకారం కావాలి అందుకు ఎట్టి పనులపైనా తాము చేయవచ్చు ఆ పనులను మంచివికాదని అన్నవారు వచ్చిపోయారన్నమాటే అధికారం ఒక వది అయితే అది చేరవలసిన సమద్రం కమ్యూనిస్టుపార్టీ అయినప్పుడు, మన్యన అడ్డుపడవలసిన అవసరం ఇంకొకళ్ల కెందుకో అవసరమని భావించి అడ్డుపడిన, వాడు అభివృద్ధిని అరికట్టినవాడే అవుతున్నాడు అందువల్ల అశాంతిగూడా ఏర్పడి, ప్రపంచశాంతికి భంగకారిగా పరిణమించేందుకుకూడా కారణమైపోతున్నాడు

* * *

ఈ అడ్డుపడే వాళ్లలో వచ్చిన చెడు లోనే శాంతి అని, అశాంతి లేక యుద్ధమని మాటలు వినపడుతున్నాయి అధికారం అనేది కమ్యూనిస్టుల సొమ్మనిగాబట్టి దాన్ని కాజేద్దామని ప్రయత్నించేవాళ్లు కాజేసి కూర్చున్నవాళ్లు, అంతేగూడా యుద్ధోన్మాదులు అయి పూరుకుంటున్నారు సెత్తిన నోరుపెట్టుకొని అధికారం కమ్యూనిస్టులదే గాని ఇంకొళ్లదికాదని రష్యా అదే పనిగా చెబుతూవున్నా గ్రహించలేక పోవడం ఉన్మాదంకాక ఏమవుతుంది ఆ అధికారాన్ని, పాఫీగాపోయే చోటుకు పోనీయకుండా చేసే ప్రయత్నాలన్నీ యుద్ధ ప్రయత్నాలుకాక ఏమవుతాయి? ఇక కథా కమామీషులతో తేలుతున్న విషయంఏమిటంటే, అధికారం దక్కించుకో చూస్తున్న కమ్యూనిస్టులంతా శాంతివాదులు, అధికారం చిక్కబట్టుకో చూస్తున్న తక్కిన వాళ్లందరు అభివృద్ధి నిరోధకులు నున్నూ, యుద్ధోన్మాదులున్నూ

* * *

ఈ అధికారం కమ్యూనిస్టు చేతుల్లోపడిన దేశాల్లో సంగతి వదిలిపెట్టే, తక్కిన దేశాల్లో దాన్ని పొందించేందుకు ఒక మార్గం ఏర్పాటు చేసారు ఆ మార్గాన్ని విప్లవం అంటారు అందులోనూ హింసతో కూడివున్నప్పుడే అది విప్లవం అవుతుంది హింసను వదిలి కాంతియుతమైన పద్ధతి అవలంబించి ఆ అధికారాన్ని సంపాయించుకోవలసిందని ఎవరు చెప్పగూడదు అట్లా చెప్పినవాళ్లకు విప్లవవ్యవహారం తెలియదనే కమ్యూనిస్టు అంటూ వుంటారు ఖర్మంచాలక ఏదో ఒక దేశంలో కమ్యూనిస్టుపార్టీకాని, ఇంకోపార్టీ విప్లవాన్ని ఏ శాంతియుతంగానో నడిపి, అధికారంలోకి వస్తుంది ఆ అధికారాన్ని చలాయించాలని అనుకుంటుంది అది విప్లవం లేదనీయవచ్చుగాని, అధికారాన్నిమాత్రం తన చేతుల్లో వుంచుకోగూడదు వుంచుకుంటా, అభివృద్ధి నిరోధకులలోనో, యుద్ధోన్మాదులలోనో చేరినట్లే అయిపోతుంది దాన్ని కమ్యూనిస్టుల పరంచేస్తేనేగాని, ఆ విప్లవం విప్లవం కాదు అందుకోసమే కమ్యూనిస్టులు అల్లర్లు చేస్తూ వుంటారు పోటీ ప్రభుత్వాలు పెట్టి "పుల్సు డెమాక్రసీ"లను నెలకొల్పుతూ వుంటారు వారిని కాదనేందుకు వీలులేదు ఎందుచేతనంటే ప్రజలు, అధికారం, శాంతి, మొదలైనవారి ఆస్తులు దేశంలో అల్లర్లు, ఈ గోల ఏమిటని, ఆత్రుత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భావించి వారిని ఏమన్నా చేసేందా, అది ప్రజలమీద యుద్ధం ప్రకటించడ మౌతుంది. వారిని విమర్శిస్తే ప్రజలకే విమర్శించడ మౌతుంది దీన్ని గూర్చి పాల్ రాబ్సన్ సంగీతాలు పాడుతాడు న్యూ టైమ్సు పత్రిక దబాయించి వ్రాస్తుంది మాస్కో రేడియో, మాస్కో పత్రికలు అసలు సత్యాన్నిగూర్చి ప్రచారం ప్రారంభిస్తాయి.

* * *

ఇదంతా తెలుసుకునో, తెలుసుకోకనో, మెస్సు నీ మధ్య ఆ గ్రేయ అనియాకు వెళ్లినప్పుడు జనపారిలాలో పెద్దలు కర్మంచాలక పోయినాడు ఇక మూడు నాయకా, కమ్యూనిస్టులు (మన దేశంలో కాదు ఇతరదేశాల్లో లెండి మనదేశంలో వీరు ప్రస్తుతం అజ్ఞాతవాసంలో వున్నారు) కమ్యూనిస్టు 'సింపతైజర్లో' గాక, మాస్కో పత్రికలవారుగూడా 'అసలు సత్యాన్ని' బట్టబయలుచేస్తూ, దుమ్మెత్తి పోయడానికి దిగారు ఆ సందర్భంలో న్యూ టైమ్సు అనే రష్యన్ పత్రిక ఏమివ్రాసిందో మాస్తే అసలు సత్యం అందరికి అర్థమైపోతుంది.

సంపాదకలేఖలు

పొగాకు రైతులకు యిసుంకోట్టా

అయ్యా, అఖిల భారత పొగాకు ఉత్పత్తిదారుల సంఘానికి సుమారు 1000 టన్నులు యిసుంకోటా భారతప్రభుత్వం మంజూరు చేసినట్లుమన్నూ, ఆ పేరుతో సంస్థ లేనేలేదనియు, ఒక నేత వున్నదని తలచినవారూ, అది రాజకీయ సంస్థగాని, వ్యాపార సరళి దెబ్బతినకుండ్డ గాదనియు, మొదలయిన విషయము లతో తర్జన భర్జనలు జరుగుట వినుచున్నాను, పత్రికలలో చదువుచున్నాను.

పొగాకు పంటకు గత సంవత్సరం మంచి ధరలు వచ్చినందువలననూ, లాభదాయకంగా వుటంచేతనే వుద్దేశ్యంతో జాగాకుంది యిదివరకలో అనుభవజ్ఞులు, అట్టి అనుభవంలేని రకుతులుగూడ కొత్త కాపుకు కట్టుదలతో ఆ యేర్పాటులలో వున్నారు కలుతులకు కావలసిన ఇనుము, పుక్కు సామగ్రి ఎంత త్వరలో అందచేసిన అంత మంచిది లాభదాయకంగా వుంటుంది.

ప్రస్తుతం ఆంధ్రదేశం అంతయు, రాజకీయ తగాదాలతో మునిగివున్నది ఈ కలుపుల అవసర వస్తువులుగూడ రాజకీయులతో ముడి పడినట్లయితే రకుతులు ఖాళాయిబ్బందిపడుదురు. గాన, రయితులకు, పొగాకు వ్యాపారులకు కావలసిన వస్తువులు ఇతర వర్గరహితాలు పరిశ్రమలు యెడలు ఈ రాజకీయ సంస్థలతో సంబంధం లేకుండా మా ఆ వ్యాపార సంస్థల ద్వారా యేర్పాటు చేయించిన యెడల రయితులకు త్వరలో ఆందగలవు ఈ రాజకీయ తగాదాల జిల్లాలలో వున్న కోఆపరేటివ్ సొసైటీలకుగూడ వ్యాపించి, మాయాలు సాధారణ రయితు కన అవసరములను, యితర రాజకీయ ప్రాముఖ్యం గల వ్యక్తి విషయాలు లేకుండా చెప్పుకోలేకుండా వున్నాడు. ఆంధ్రులు జాతీయోద్యమంలో చూపిన త్యాగము, శ్రియాశక్తుంగా చూపించలేక పోవుటయే దీనికి ముఖ్య కారణంగా కనిపించుచున

'సంస్థానప్రభుత్వం తనయావచ్ఛక్తితో దుండగులను అణచివేస్తుంది'

ప్రజలసహకారం అవసరమని హైద్రాబాద్ హోంశాఖామంత్రి ఉద్బోధ

హైదరాబాదు, జూన్ 26 "సంస్థాన ప్రభుత్వం తమ యావచ్ఛక్తినీ ప్రయోగించి గూండాలను అణచివేయ సంకల్పించింది చట్టబద్ధక్రమ ప్రవర్తించే ఏ పౌరుడూ పోలీసు అధికారులకుగాని, సివిల్ అధికారులకుగాని భయపడ నక్కర్లేదు. కాని అరాచకాన్ని వ్యాపింపజేసే మనిషి ఎవరైనా చాల కఠిన చర్యలకు గురి అవుతాడు," అని హైద్రాబాదు హోంశాఖామంత్రి ఎమ్ శేషాద్రిగారు నేడు హైద్రాబాదుకు 24 మైళ్ల దూరంలో వున్న యాదగిరిపల్లిలో ఒక పెద్ద ప్రజానిమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు

శేషాద్రిగారు ప్రత్యేక కమీషనరు కెప్టెన్ నంజప్ప పౌరపరిపాలకుడు ఆర్ జె రెడ్డి ఇద్దరూ ఇస్టుతాలూకాలో పర్యటించి వెంకటేశ్వరరావు జిల్లాపోలీసుసూపరింటెండెంటు కెప్టెన్ సుందర ఎస్టేట్లలో కలిసి హైదరాబాదుకు 15 మైళ్ళదూరంలో ఉన్న యాదాలగ్రామం వెళ్లారు అక్కడ 15 తేదీజులక్రిందట ఒకహత్య జరిగింది ఈహత్యను దర్యాప్తుచేయగా అది విప్లవోద్యమాల కృత్యం కాదని తేలింది ఈ సంఘటన స్థానికప్రజలలో భయభ్రాంతి కలిగిస్తున్నదని తెలిసి హోంమంత్రి ఆగ్రామం వెళ్లారు

తన్ను చూడవచ్చిన గ్రామస్థులకు శేషాద్రిగారిలా చెప్పారు

"గత 18 నెలల్లోను హైదరాబాదు ప్రభుత్వం ప్రజల స్థితిగతులను బాగుపరచటానికి చాలాచేసింది గ్రామస్థులకు సమౌకర్యాలను సౌకర్యాలని ప్రభుత్వ ఆదుర్దాగా ఉన్నది ప్రజలను కష్టాలలో ఆదుకోటానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉన్నది. ప్రభుత్వానికి ప్రజలు తోడ్పడాలి అరాచకనిర్యాలనలో తాము చేయగలిగిదంతా చెయ్యాలి ప్రభుత్వాధికారులు ప్రజాసేవకోసమే అక్కడ ఉన్నారు ప్రజలు తోడ్పడితే నేరస్థులు త్వరలో పటాపంచలు కాగలవు

గ్రామాల్లోని హోం గార్డులను నేను తనిఖీ చేశాను. ఉత్సాహవంతులైన యువకులు హోంగార్డులలో చేరట చాల సంతోషకరంగా ఉంది అవసరం వచ్చినప్పుడు వీరు తమ శక్తిని ప్రదర్శించగలరని ఆశిస్తున్నాను

రైతులు సౌకర్యాల కోసం సూచనలు త్రవ్వించటం పాఠశాలలు స్థాపించటం రోడ్లు వేయటం, మొదలైన అభివృద్ధి కార్యాలను ప్రభుత్వ చేస్తున్నది కాని యీ పనులు ఇతోధికంగా జరగాలంటే శాంతి భద్రతల స్థాపన అత్యావశ్యకమని మీరు మరిచిపోరాదు

కెప్టెన్ నంజప్ప జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు వి గోపాల రెడ్డిగార్లుకూడా ఆ సభలో ఉపన్యసించారు.

యాదాలు సభలో మాట్లాడుతూ గూండాలు తమ దౌర్జన్య చర్యలను విరమించకపోతే ప్రభుత్వం కఠిణమైన వ్యవహారి చవలసి వస్తుందని కెప్టెన్ నంజప్ప హెచ్చరించారు ప్రతిదానికి పోలీసులపై ఆధారపడరాదని దౌర్జన్యం నుండి స్వీయ రక్షణ చేసుకొనటానికై ప్రజలు గ్రామరక్షణదళాలలో హోం గార్డులలో చేరాలని ఆయన ఉద్బోధించారు.

రైత్వారీ కాంట్రాక్టరీ చట్టం వల్ల కలిగే లాభాలను పర్సానెల్ కలెక్టర్ రావుగారు ప్రజలకు వివరించారు

కల్లోల ప్రాంతాల్లో హోం గార్డులకు పనిచిపెట్టడానికై ప్రభుత్వ 2 వేల తుపాకులను కొన్నదని తెలుస్తున్నది (ఎ ఎ)

అజాద్ మధ్యప్రాచ్య పర్యటన వాయిదా

న్యూఢిల్లీ జూన్ 27 గతరాత్రి జరిగిన ప్రమాద కారణంగా విద్యామంత్రి మౌలానా అజాద్ ఇరాన్ టర్కీ బ్రిటనులలో తన పర్యటన కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు జూలై 14న బయలుదేరదామనుకున్నారు కాని సెప్టెంబరు వరకూ రాపర్యటన జరగదు

జాతిప్రాంతాల చట్టం అమలు

పాకిస్థాన్ అభ్యర్థనకు దక్షిణాఫ్రికా నిరాకరణ

కరాచీ జూన్ 26 ఇండియా సమస్యపై రాయబేలిలో సమావేశం జరిగేదాకా జాతిప్రాంతాల చట్టం అమలులో పెట్టకుండా నిలిపివేయ్యవలసి దని దక్షిణాఫ్రికాను పాకిస్థాన్ ప్రభుత్వ కోరిందికాని దక్షిణాఫ్రికా ప్రభుత్వ దీనికి అంగీకరించలేదు అయితే జాతిప్రాంతాల చట్టం డిసెంబరు నెలాఖరు అమలులోకిరాదనీ ఆలోపుగా రౌండ్ టేబిల్ సమావేశ జరపవచ్చునని దక్షిణాఫ్రికా సూచించింది జాతిప్రాంతాల చట్టాన్ని అమలులో పెట్టడ వాయిదా వేస్తే ఇండియా రౌండ్ టేబిల్ సభలో పాల్గొనేటట్లు ప్రోత్సహించగలనని పాకిస్థాన్ అన్నది

దక్షిణాఫ్రికా చేసిన సూచనను గూర్చి పాకిస్థాన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది

దక్షిణాఫ్రికా విధానంపట్ల తీవ్ర అసమ్మతి

1వ పేజీ తరువాయి

యి డ్లకు పంచివేసి పాఠశాలలను తగులబెట్టేదమను తెచ్చి పులుకూడ జరిగెను

రేవుప్రాంత పోలీసులు యావన్మంది సేడతయు డ్యూటీచేయుచు నే యుండిరి దౌర్జన్యము జరిగినయెడల దానిని అణచివేయుటకు పోలీసులు సిద్ధముగా నుండిరి అవసరమైనయెడల పోలీసులకు సాయము చేయుటకు సైనికులు సిద్ధముగా నుండిరి.

నేటిదినమును జాతీయ సంతాపదినముగా జరుపవలెనని ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు వారు విజ్ఞప్తిగావి చియుడిరి ముఖ్యముగా భారతీయులు ఈ సంతాప దినమును జరిపినట్లు కనిపించుచున్నది.

స్వామి సహజానంద సరస్వతి మరణం

సుప్రసిద్ధ బీహారు రైతునాయకుడు

పాట్నా జూన్ 27 సుప్రసిద్ధ కిసాన్ నాయకుడును అఖిల భారత కిసాన్ కార్యదర్శియునగు స్వామి సహజానంద సరస్వతి నేటిరాత్రి 3 గంటలకు పక్షవాతముచే ముజఫర్‌పూరులో మరణించి నేటి ఉదయము వారి కళేబరమును యిచ్చటకి తీసికొని వచ్చిరి పాట్నాకు పశ్చిమమున 18 మైళ్ల దూరములోనున్న ఫీటాకు దానిని తీసికొని పోయి అచ్చట దహనసంస్కారము గావించెదరు

స్వామి సహజానందగారు 1899 సం॥ మున గాజీపూరులో (యు॥ పి॥ లో) పుట్టెను ఆయన సుప్రసిద్ధ సంస్కృతపండితుడు చాలాకాలము ఆయన కాంగ్రెసులో నుండెను కాంగ్రెసులో నుండెను

నల్గొండజిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి సంజీవిగారి పర్యటన

గూండాలను పట్టిఇస్తే బహుమతులిస్తామని ప్రకటన

సికింద్రాబాదు జూన్ 26 ప్రస్తుత హైదరాబాదులో ఉంటున్న కేంద్ర సివిల్ సప్లయ్ శాఖా డైరెక్టరు టి జి సంజీవిగారు నల్గొండ జిల్లాలో నిన్న శీఘ్రగతిని పర్యటనచేస్తూ అనేకచోట్ల ప్రజలకు ఖైద్యోత్సాహాలు స్థానిక ప్రభుత్వశక్తులలో విశ్వాసాన్ని పురికొల్పుతూ ఉపన్యాసాలు చేసారు

జీవిగారితో కె ఎన్ వి. నరసప్ప తదితర జిల్లాఅధికారులు అధికారులేతరులు గూడా తిరిగారు

తంగెళ్ళపల్లి గ్రామంలో జరిగిన ఒకపెద్ద సభలో మాట్లాడుతూ యెలమంద, సీతారాం రెడ్డి అనే పేరుమోగిన గూండాలను పట్టిఇచ్చి వారికి బహుమతులు బహుమానమిస్తామని సంజీవిగారు ప్రకటించారు 15 రోజులలో యీ దుష్టులను పట్టియిస్తామని గ్రామస్థులు వాగ్దానం చేశారు

తరువాత అధికారబృందం గుడిమల్కాపూర్ నారాయణపూర్ గ్రామాలకు వెళ్లి నారాయణపూర్‌లో ప్రత్యేకసాయుధపోలీసు ఔట్ పోస్టును హోం గార్డులను తనిఖీచేశారు.

నేను వచ్చేటప్పుడు భారతప్రభుత్వము డి ఒక దేశ తెచ్చాను హైద్రాబాద్ ప్రభుత్వ మీకష్టాలన్నిటినీ నివారిచటానికి దీక్షవహించి ది దానికి మీసంపూర్ణసహాయ కావాలి మీతీవనస్థితి గతులను పరిశీలి తి, వాటిని అభివృద్ధిచేసే మార్గాలన్వేషి చడానికి నేనువచ్చాను అని జీవిగారు నారాయణపూర్ ప్రజలకు చెప్పారు.



సింగపూర్‌లోని కాథే విమానాశ్రయంలో ప్రధాని నెహ్రూకు అభ్యర్థి ప్రజలందరికీ దర్శనమివ్వటానికిగాను ప్రధాని నెహ్రూ కారులో లేచి నిల్చున్నారు.

ప్రధాని నెహ్రూకు సింగపూర్ గవర్నర్ సర్ ఫ్రాంక్ సిట్సన్ ఆదివారి ఎదు ఆవిడు దర్శనంలో నెహ్రూ ప్రసంగం నెహ్రూ ఎంచేతి వైపున కూర్చున్నవారు సింగపూర్ గవర్నర్ సర్ ఫ్రాంక్ సిట్సన్

దూరప్రాచ్యంలో అత్యంత ప్రమాదభరిత పరిస్థితి

అమెరికాకు ఆందోళన కలిగిస్తున్నదని డీన్ ఎచిసన్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 26 కొరియాలో యుద్ధం, దీనిమూలంగా దూరప్రాచ్యంలో ఏర్పడ్డ ప్రమాదభరితమైన పరిస్థితి అమెరికా ప్రభుత్వానికి చాలా ఆందోళన కలిగిస్తున్నాయని విదేశాంగమంత్రి డీన్ ఎచిసన్ ఈవేళ సెనేట్ వ్యయపరిశీలన సంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ అన్నాడు

ప్రపంచ సైనిక సహాయ కార్యక్రమంక్రింద 122 కోట్ల 25 లక్షల డాలర్లు మంజూరు చేయవలసిందని శాసనసభను అధ్యక్షుడు ట్రూమన్ అడిగాడు ఈ ప్రతిపాదనను పరిశీలించటానికి కమిటీ ఈవేళ రహస్య సమావేశం జరిపినప్పుడు కొరియా పరిస్థితి ఎలా ఉన్నదీ వివరించవలసిందని సభ్యులు కొందరు ఎచిసన్‌ను అడిగారు అప్పుడు ఆయన పైన జెప్పినవిధంగా ఒక ప్రకటన చేశాడు

ఈప్రకటన దరిమిలాను పత్రికలకు కూడా ప్రచురణార్థ విడుదల చేయబడి ది కొరియా విషయ లో అమెరికా ఇప్పటికి ఏంచేయదలచి ది అని ప్రశ్నించగా వ్యవహార అ శాఖ పూర్తిగా అధ్యక్షుని చేతిమీదుగానే నడవవలసి ఉంటు దని చెప్పి ఆ ప్రశ్నకు సమాధాన ఇవ్వకుండా ఆచిసన్ తప్పుకున్నాడు

ప్రపంచ సైనికసహాయ కార్యక్రమ లో కొరియా ఫిలిప్పీన్లకు 1 కోటి 60 లక్షల డాలర్లు ప్రత్యేకింపబడినవి అచి సన్ ఇలా అన్నాడు "దూరప్రాచ్యపరిస్థితి ఇదివర కెప్పుడు ఇంత ప్రమాదభరిత గా అమెరికా ప్రభుత్వానికి ఇంత ఆందోళనజనక గా లేదు ఈ కార్యక్రమ క్రింద కొరియా ఫిలిప్పీన్లకేగాక చైనా ప్రాంతానికి కూడా 7 కోట్ల 50 లక్షల డాలర్లు సైనిక సహాయం ఇవ్వాలని ఉద్దేశిస్తున్నాము

ఈ కార్యక్రమ కోసం ప్రభుత్వం అడిగిన మొత్తాన్ని శాసనపూర్ణ గా మంజూరు చేయడమే గాక బిల్లులోఉన్న నిబంధనలను మరీ బిగి దకుండా ఇప్పుడున్నట్లు స్థూలంగానే ఉంచేయ్యాలి

ఈ కార్యక్రమ క్రింద అడిగిందంతా మంజూరు చేయటం అవసరమని ఆశిస్తున్నాము ఇక్కడ లేదనుకు టాను దూరప్రాచ్యానికి సంబంధించిన సమస్త వ్యవహారాలను అధ్యక్షుడే స్వయంగా చూస్తున్నారు"

'కొరియా మూలంగా అమెరికా యుద్ధానికి దిగకూడదు'

రిపబ్లికన్ సెనెటర్ల ప్రకటన

వాషింగ్టన్ జూన్ 26: దక్షిణ కొరియాపై ఉత్తరకొరియా కమ్యూనిస్టులు దండయాత్ర ప్రారంభించి నందుమూలాన అమెరికా యుద్ధ లో దిగకూడదు అని అమెరికన్ రిపబ్లికన్ సెనెటర్లు ఏకగ్రీవ గా ప్రకటించారు రిపబ్లికన్ సెనెటర్ల అధ్యక్షుడు యూజీన్ మిల్లికిన్ దక్షిణకొరియాకు ఆయుధాలను సైనికసామగ్రిని సప్లై చేయుట అవసరమని తామ తమ పార్టీ సమావేశ లో అంగీకరించినట్లు తెలియజేశాడు

"అంతేగాని కొరియా మూలంగా అమెరికా యుద్ధ లో దిగవలసిన పనిలేదు ఈ సైనిక సంఘర్షణ మనలను యుద్ధ లోకి యీడ్వగలదు" అని సెనెటర్ మిల్లికిన్ అన్నాడు. రమ్మన్నవే శిక్షణపొ దిన ఉ కొరియన్ సైనికులు దక్షిణ కొరియాపై దండెత్తనున్నారని ముందుగా హెచ్చరిక చేయలేకపోయిన గుటు, సైనికశిక్షణ, విజ్ఞానంగాక్షణ, రిపబ్లికన్లు తీవ్రంగా విమర్శించారు.

బి. ఎన్. రావుతో ప్రముఖుల చర్చలు

ఆంక్షల అమలు సమస్యపై పరిశీలన

న్యూయార్క్ జూన్ 26 ఉత్తరకొరియా మీద సమితిఆంక్షలను ప్రయోగించే సమస్య చాలా ప్రధాన గా పరిణమించటంవల్ల భారతప్రతినిధివర్గం ఇప్పుడు ఉన్నతరాజకీయ ఎంచలవానికి కేంద్రమయి ది భారతప్రతినిధి వర్గ నాయకుడు సర్ బి యన్ రావ్ భద్రతామండలికి ఈనెల అధ్యక్షుడ వహించటమే దీనికి ముఖ్యకారణ

నేడు భద్రతామండలిలో బ్రిటన్ ఫ్రాన్స్ నార్వే అమెరికాలకు ప్రతినిధులుగా వున్న వ్యక్తులు ఒకరితరవాత ఒకరుగా సర్ బి ఎన్ రావును కలుసుకున్నారు భద్రతామండలి లో కొందరు సభ్యులు కోరనున్న ఆంక్షలనూ వాటిపర్యవసానాలనూ వాళ్లు ఆయనతో చర్చించినట్లు తెలుస్తున్నది

ఆంక్షలను విధించట వంటిప్రధాననిర్ణయాన్ని భద్రతామండలి చేస్తున్నప్పుడు రష్యాగైరుహాజరుకావట సక్రమమేనా అన్న విషయాన్ని సమితి పరిశీలించవలసి వున్నది

ఒకవేళ భద్రతామండలి ఆంక్షల తీర్మానాన్ని ఆమోదించినప్పటికీ శాశ్వత సభ్యులలో ఒకటైన రష్యాలేకుండా అమలు జరపట సక్రమమేనా అన్న విషయమై నిపుణులు ఇంకా ఏమీ తేల్చుకోలేదు

అయితే ఐక్యరాజ్య సమితి చ్యుతీ సుంకటానికి మరొక ముఖ్య అటంకం ఉన్నది

ఇప్పుడు దక్షిణ కొరియామీద యుద్ధ చేస్తున్న వారొక కొరియా ప్రజాప్రభుత్వమే కాని విదేశీయ ప్రభుత్వ కాదు రష్యా తెరవెనుకనిరి వాటకం అడిస్తున్నదని ఆరోపించేవాళ్లు దానికి ఖచ్చితమైన నిదర్శనాలు చూపించలేక పోయినప్పటికీ దీనివల్ల చాలచిక్కులుగలవని భావించబడుతున్నది

భద్రతామండలికి హక్కులేదా?

తుందిపాయింట్ ఆఫ్ ఆర్డర్‌మీద భద్రతామండలి అధ్యక్షుడు బి యన్ రావు ఒక నిర్ణయం చేయవలసి వుంటుందని అజ్ఞప్తులు చెప్తున్నారు.

'సమితికి సైన్యం ఉంటే కొరియాలో వాడేదే'

ట్రిగ్వీలీ ప్రకటన

లేక్‌సక్సెస్ జూన్ 27 'ఐక్యరాజ్యసమితికింద అంతర్జాతీయ సైనికదళమే ఉంటే దీనిని కొరియాయుద్ధ లో ప్రయోగించటంలో ఎటువంటి దోషమూ ఉండదు" అని ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ట్రిగ్వీలీ నేడు రేడియోలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించాడు.

"ఐక్యరాజ్యసమితి ప్రతిపక్ష కొరియా సంఘర్షణ ఒక వాలుగావచ్చినది. కొరియా రిపబ్లిక్ (దక్షిణకొరియా) ఐక్యరాజ్యసమితి కన్న శిశువు అని చెప్పాలి అందువల్ల ప్రపంచమంతటిలోనూ కొరియాలో సమితికి బాధ్యత ఎక్కువగా ఉన్నది" అని లీ అన్నాడు

ఐక్యరాజ్య విలేఖరుల సంఘప్రతినిధులతో రేడియోలో గోష్ జరుపుతూ లీ ఈ వివరణ చేశాడు

ఈ చర్చ లో కమ్యూనిస్టు వైఖరి ప్రత్యేక విషయం ఏమైనది అని ఒక విలేఖరి ప్రశ్నించగా సమితి సర్వసభ్యసమావేశ పెట్టెర్ లో జరిగేలాపుగా కమ్యూనిస్టుచైనాకు సమితిలో సభ్యత్వ లభించటానికీ, రష్యా మళ్లీ సమితి కార్యక్రమంలో పాల్గొనటానికీ అవకాశం ఉన్నదని అన్నాడు

'భద్రతా మండలి నిర్ణయం క్రమబద్ధం కాదు'

టాస్" వార్తా సంస్థ వ్యాఖ్య

లండను జూన్ 27 కొరియా పై జరిగిన భద్రతామండలి సమావేశ గురించి వ్యాఖ్యానిస్తూ నేడు "టాస్ సోవియట్ వార్తా సంస్థ జూన్ 25న జరిగిన సమావేశం చేసే ఎట్టి నిర్ణయమూ క్రమబద్ధ కాదేనన్నది స్పష్ట అమెరికా ప్రతినిధి ఉత్తర కొరియా సేనలు దక్షిణ కొరియాపై దాడి చేసినవని ఆరోపించి కొరియా పరిస్థితిని ఆ దృక్పథంతో వర్ణించాడు" ఉన్నది

పెట్రోల్ రేషనింగ్ రద్దు

(o)

నగరంచుట్టూ 35 మైళ్ల వరకు వర్తింపు

చెన్నపట్నం జూన్ 26 నగరములో 15వ తేదీను డి అమలులోకి వచ్చే పెట్రోలు రేషను తొలగింపు నగరము చుట్టూ 35 మైళ్ళ వరకు కూడా వర్తించును నగరములో పెట్రోలు రేషను తొలగింపుట చేతరవాణాశాఖ కార్యము కలదెగ ఎట్టు ఉత్తర ఆర్కాడు చిత్తూరు మూడు జిల్లాలలో పెట్రోలు సప్లయి ప్రస్తుత కోటాకంటే 30% ఎక్కువగను

నెల్లూరు జిల్లాకు యిట్టి రవాణా సదుపాయము లేనికారణమున ఆ జిల్లాకు యీ ఏర్పాటు వర్తింపచేయుటకు సాధ్యపడకున్నది

భారత అధ్యక్షునితో నెహ్రూ సమాలోచన

న్యూఢిల్లీ జూన్ 26 దేశాంతరాలలో పర్యటన ముగి చుకొని న్యూఢిల్లీకి తిరిగి వచ్చిన తక్షణమే ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ తన మామూలు కార్యక్రమంలో నిమగ్నుడైనాడు ఢిల్లీకి వచ్చేరాడ తోటే ప్రభుత్వ కార్యాలయానికి బయలుదేరిపోయి పేరుకొని పోయిఉన్న ఫైళ్లన్ను తిరగవేయటం మొదలుపెట్టాడు.

సాయంత్రం ప్రభుత్వ భవనానికివెళ్ళి అధ్యక్షుణ్ణి కలుసుకున్నాడు. ఆతర్వాత ప్రధానమంత్రి నివాసంలో మంత్రివర్గ సమావేశ జరిగింది

సింగపూర్ వద్ద భారత నౌకాదళ విన్యాసం

సింగపూర్ జూన్ 26 రాయల్ నౌకా నౌకాదళాలతో కలిసి భారతీయ నౌకాదళం సింగపూరుకు సమీపంలో జూలై 27 మొదలుకొని రెండు రోజుల పాటు యుద్ధ విన్యాసాలు జరుపుతవి. రాయల్ నౌకాదళాలు భారతీయ నౌకాదళ మీద దాడిచేసినట్టు అనీ తప్పించుకోటానికి ప్రయత్నించినట్టు అభినయం జరుగుతుంది భారతీయ నౌకాదళం ఇతరపెద్దఎత్తున విన్యాసం జరపడ ఇదే ప్రథమం

17 ఏళ్ల యువకునిచే పితృహత్య

ఇండోర్ జూన్ 26 ఒక 17 ఏళ్ల యువకుడు నిద్రిస్తున్న తనతండ్రిని కాతోటు పొడిచి హత్యచేశాడు.

ఈహత్యచేసిన వెంటనే ఈ యువకుడు దగ్గిరగాఉన్న పోలీసు స్టేషనులోనికి వెళ్లి పోలీసులకు లొంగిపోయాడనీ కాకపోతే పోలీసులకు ఇచ్చివేశాడనీ తెలుస్తున్నది పోలీసుస్టేషనుకు వచ్చేవరికి ఈ యువకుని బట్టలు రక్తతో తడిసిఉన్నాయని తెలుస్తున్నది. తండ్రి మరిఒక భార్యను వివాహం చేసుకొని తనతలిని తిన్నగా చూడకపోవటంవల్లనే ఇతడీ పని చేశాడని తెలుస్తున్నది

దక్షిణ కొరియా రాయబారి విజ్ఞాపన

1వ పేజీ తరువాయి

సులూ టాంకులూ అవసరం అమెరికనులు విల్లెట్టప్పుడు మాకు తగినంత తుపాకులూ, తూటాలూ ఇచ్చివెళ్ళారు

"ఇప్పటికే చాలా ఆలస్యమయింది. ఈ పాటికి శత్రువు మా రాజధానిచేరి ఉండవచ్చు కాని అమెరికా ప్రజలూ ప్రపంచప్రజలూ మాపట్ల సానుభూతి కలిగి ఉంటారని నా విశ్వాసం. తూర్పు రంగంలో అమెరికా తప్పక సహాయం చేస్తుందని నాఆశ

"కొరియాకు సైనిక సహాయం చెయ్యడానికి అమెరికను కాంగ్రెసు ఆమోదించి ది. అధ్యక్షుని పక్షకూడా అయింది కాని అది ఇంతవరకు కొరియాకు అందలేదు

అది మాకిప్పటికే అత్యావశ్యకం మాపై గల మిత్రభావంవల్ల కేవలం ప్రజాస్వామికానికంతటికీ శత్రువుకు విరోధించడంలో అమెరికా మాకు అండగా నిలవాలి

"ఆదివారంనాడు నేను మా (దక్షిణ కొరియా) అధ్యక్షునితో మాట్లాడినప్పుడాయన, అమెరికా అధ్యక్షుని స్వయంగా సహాయం కోరమని హెచ్చరించారు. తీవ్రపరిస్థితిని ధైర్యంతో ఎదుర్కొంటున్నామని అమెరికా అధ్యక్షునికీ కాంగ్రెసుకూ తెలుపమని నేపాల్ నుంచి ఒక టెలిగ్రామ్ వార్త వచ్చింది.

"ప్రపంచ శాంతిని భంగంచేసే ఈ దుష్కృత్యను అరికట్టడానికై అమెరికా తక్షణం మించకుండా మాకు సహాయం చెయ్యాలి అమెరికా కొరియాకు సాధ్యమైనంతసహాయం చెయ్యడానికి ఐక్యరాజ్యసమితిచేత చేయించడానికి యత్నిస్తున్నదని ట్రూమన్ ఎచిసనులు చెప్పారు. ఆయుధ సహాయం గురించి వారు చెప్పిన సమాధానం ప్రోత్సాహకరంగా ఉన్నది"

దక్షిణ కొరియా శాసనసభలో తీర్మానం

ఉత్తర కొరియా సేనలను ప్రతిఘటించడానికి అధికమైన ఆయుధ సహాయం చేయవలసినదిగా అమెరికా అధ్యక్షుడు ట్రూమనునూ అమెరికను కాంగ్రెసునూ అర్థిస్తూ దక్షిణ కొరియా శాసనసభ నేడు తీర్మానించింది

'చైనా ప్రాతినిధ్యంపై రాజీ కుదర్చాలి'

సమితి సభ్యులకు ఇండియా సమితి హెచ్చరిక

న్యూఢిల్లీ జూన్ 26 ఐక్యరాజ్య సమితి సభ్యులందరు చైనా ప్రాతినిధ్యం విషయంలో ఒక రాజీమార్గంకు వచ్చారని ఇండియా లోని ఐక్యరాజ్య సమితి ఈవేళ ఒక విజ్ఞప్తి చేసింది జెనీవాలోని ఐక్యరాజ్యసమితి సంఘం కూడా ఇవ్వాళ ఒక విజ్ఞప్తిచేసింది రజకుమారీ అమృతకౌరు ఇండియా ఐక్యరాజ్య సమితి సంఘానికి ప్రారంభోత్సవం చేశారు ఈసమావేశానికి ప్రముఖుల సందేశాలు వచ్చేశారు

పోత ఇళ్ల ఫ్యాక్టరీ

స్వీడిష్ కంపెనీతో ఒప్పందం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ జూన్ 27 స్పన్సర్ కంపెనీ అనే స్వీడిష్ కంపెనీ ఒకటి ఇండియాలో పోతఇళ్ల ఫ్యాక్టరీ స్థాపించడానికి అనుజ్ఞ అడిగింది పెట్టుబడిలో తాతానే పెట్టుకుంటున్నామనీ సాంకేతిక నిపుణులను కొందర్ని స్వదేశ నుంచి తెచ్చుకొని తక్కినవాళ్లని ఇక్కడ తర్ఫీదుచేసుకు టామనీ ఆ కంపెనీవారు అంటున్నారు. తాము తయారు చేసే ఇళ్ల ఖరీదు 120 పౌన్లకు మించదని వారు అంటున్నారు ప్రభుత్వ ఫ్యాక్టరీకి పోటీగా ఇటువంటి ప్రైవేట్ ఫ్యాక్టరీ ఒకటిదేశంలో ఉండట అవసరమనీ పోటీద్వారానైనా ఇళ్లు చౌకగా లభించే పనికాలం ఏర్పడుతుందని కొందరు అంటున్నారు

వెంటనే డెలివరీ
వెబెర్
సోడా ఫౌంటెన్ టీ

ఇంకను మరెన్నో రకములవి
వెబెర్ బాటిల్ కూలర్సు
ఐస్ క్రీం కాబినెట్
సోడా ఫౌంటెన్
ఐస్ కాండీ ప్లాంట్లు
ఐస్ ప్లాంట్లు
ADDISON & CO. LTD.,
MADRAS, BANGALORE & WELLINGTON

"నగరులో కాంగ్రెస్ ప్రాథమిక అర్హత సభ్యత్వ జాబితాలను పరిచేయుటకు వీలుగా ఎన్నికలు వాయిదా వేయాలి"

అఖిలభారత కాంగ్రెస్‌సంఘం నియమించిన ప్రత్యేకాధికారికి పట్టణ ఆంధ్రకాంగ్రెస్ ప్రముఖుల విజ్ఞాపన

చెన్నపట్నం జూన్ 26 "భగవంతుని పేరిట కాంగ్రెసు ప్రతినిధులు మీరు ఎన్నికలను వాయిదా వేయవలెనని ప్రార్థించుచున్నాము. ఈ లోపల ప్రాథమిక, అర్హ సభ్యుల జాబితాలను పరిశీలించి, ఒప్పందమునకు వచ్చిన సూత్రము ప్రకారించి ఆ జాబితాల పరిశీలనకు తగువ్యవధి నిమ్మని కోరుచున్నాము అని శ్రీ గుంటూరు వరదింహారావు మరి 45 గురు అభ్యర్థులు ఆ భాగాం ఉద్యోగి కౌశిక్‌గారికి ఒక విజ్ఞప్తిని జారీచేసారు దానిపై ఈ క్రింది అభ్యర్థులు సంతకం చేసారి గుంటూరు వరసింహారావు, శట్టా వెంకటరాఘవాచారి, కోత్తూరి సుబ్రహ్మణ్యం సూర్యప్రభగవాన్, రంగాచారి విప్పర్ల రోశయ్య, కొమ్ము రాఘవులు కొత్తూరి పట్టాభిరామయ్య భట్టిప్రోలు పోసుందరరావు, పంతిరి మల్లికార్జునరావు సుమ్మ కోటరత్నం పి. శ్రీరాములు, ఎస్ మధుసూదనమ్ బి. ఎస్ కర్మ్ జి ఆదినారాయణ, డి వెంకటస్వామి కీలం సత్యనారాయణ, టి శేషప్పబల్లి ఎస్ ఎస్ ఆప్పారావు, పి పద్మనాభం రామకృష్ణరావు, టి సీతారామాచారి పి ఆర్ గోవిందస్వామి పి పి సుబ్బారావు పి అదినారాయణ ఎ రంగనుబన్నార్ ఎస్ ఎం రాఘవులు, కె వి కృష్ణమూర్తి పి రామారావు మెలుగుల సీతారామయ్య పి. హెచ్ కృష్ణమూర్తి, డి. ఆర్ కృష్ణారావు ఎస్ వి కటరమణ కె రాములు రామన ద్రుని వెంకటప్పు భాగవతుల లక్ష్మీనారాయణ, ఎస్ అప్పారావు, ఏ కన్నయ్యన్ ఏ పి భాస్కరం ఎస్ పుల్లయ్య సుబ్బయ్య పంకిజ బల్లి వి సత్యదేవి, వడ్లమన్నాటి దామోదరరావుగారలు.

వివాద పూర్వోత్తరాలు

"సంతకం చేసిన వారంతా ఎన్నికలకు నిలువదలిచిన అభ్యర్థులు. భట్టుగారు మూడవ తేదీన మద్రాసువచ్చి మద్రాసుతగూను విచారించిరి స్పెషల్ ఆఫీసరుని ప్రకటించుకొనుచున్న ఎం కె. వి రెడ్డిగారి దగ్గరనుంచి వారు ప్రాథమిక సభ్యుల జాబితాలు కట్టలను జేరం చేసుకొని వెళ్లిపోయిరి అతడు అసలు ప్రతులని అయన కిశ్చయము జాబితి భట్టుగారు పుచ్చుకొని అం. రా కాంగ్రెసు కార్యాలయంలో ప్రతులుంత యారు చేయించి పంపుతామని వెళ్లిపోయారు బెజవాడలో విచారణ కని భట్టా రాఘవాచారి వెళ్లియుండిరి ఈసలు ప్రతులు పరిశీలనకా కాదా అని వారు తెలుగుకోవలెగోరిరి ఈ సందర్భము వలెము చేసుకొను అవకాశవాదులు పాత జాబితాలు మార్చి కొత్తపేర్లను ఇరికించుచున్నారని ఆయన కనుగొన్నట్లైన ఆ విధముగా ఆయన ఒక విజ్ఞప్తి భట్టుగారికి అందచేసెను

ఒకవ్యక్తి ప్రేరణపై కొత్తపేర్లను చేర్చుకొన్నారని అది నివారింపవలసి దని కాంగ్రెసు అధ్యక్షులకు అ రా కాం అధ్యక్షులకు భారత కాంగ్రెసు కార్యదర్శికి తెలుపుకొని ఉంటిమి.

చెన్నపట్నములో ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికల నిర్వహణ చుటకు తాము నియమింపబడినారని పత్రికలలో చూచితిమి కార్యక్షేత్రంలోను జూన్ 13 14 తేదీలందు జామీనేషన్లు తీసుకొనెడి మనుపనియు, పాండూరెగారు మద్రాసు (అం కాం అధ్యక్షులు) ప్రాథమిక అర్హసభ్యుల జాబితాలను తయారు చేయుదురనియు తరువాత రెండు రోజులు జామీనేషన్లు వేయుటకు స్వాధీనమవ్వబడునని యు తెలుపబడెను ఎన్నికల సంఘ వారి పరిశీలన పర్యవసానమా ఈ లోపల ఎన్నికల నిలుపుదలచేయుచూ కాంగ్రెసు అధ్యక్షులు ఉత్తరువు చేసిరి దేరి

'రాష్ట్రకాంగ్రెస్ కార్యాలయంలోని జాబితాలు సరియైనవి కావు'

జూన్ 18 వ ఎన్నికలలో ఏ సంఘంవారు పరిస్థితులను పరిశీలించి భట్టుగారే తమ తీర్పును పునఃపరిశీలన చేయవలెనని నిర్ణయించిరి భట్టుగారి కొత్త తీర్పు ప్రకారం జూన్ 24 వ మద్రాసులో జామీనేషన్ల స్వీకరణ లేదిగా నిర్ణయించబడెను మీరు 14 వ తేదీన ఒకసారివచ్చి కొందరు రిటర్నింగ్ ఆఫీసర్లతోను, జిల్లా కాంగ్రెసు సభ్యులతోను మి. హనుమంతరావు మున్నగు వారితోను చర్చించిరి. దాని ప్రకారం అ ఆ కాంగ్రెసువారు అమోదించిన ప్రాథమిక అర్హసభ్యుల జాబితాల ప్రకారం ఎన్నికలు జరుగ నిర్ణయి వడపైనది. అం రా కాం పరిషత్ కార్యాలయంలో తయారు చేసిన జాబితాలు సత్యమైనవికావనీ అ దవల్ల వాటిని తాము అంగీకరి ప బోవడములేదనీ భట్టా రాఘవాచారిగారు ప్రకటించిరి. మీరు అ.. ప్రతులని చెప్పబడేవాటిని పరిశీలించి తయారుచేయించి పంపెడమని ఢిల్లీ తీసుకొని పోయిరి దీని క్రమమైన ప్రాథమికసభ్యుల పేర్లనే అ దు ఉంచుటకు గూడా ఒప్పందము జరిగియుండెను. పరిశీలన తకాలుగాని వేలుముద్రలుగాని లేని వారిపేర్లు తొలగించి వేయుటకు ఒప్పుకొనబడెను. హనుమంతరావు రాఘవాచారిగారలు దీని కంగీకరించిరి అర్హసభ్యుల జాబితాలకు మీకు పంపుటకు అంగీకరించిరి. రాఘవాచారిగారు జిల్లాకాంగ్రెసు రికార్డుల నుంచి జాబితాలను తయారుచేసి జిల్లాకాంగ్రెసు కార్యదర్శి చే మీమారు వేయించిరి స్పెషల్ ఆఫీసరుగా చెప్పకొని అసలు ప్రతులను తమ అధీన లో ఉంచుకొన్న రెడ్డిగారి దగ్గరనుంచి జాబితాలను రప్పించి పంపుమంతరావుగారు ప్రతులను ఖండ చేసెదమని రి రాఘవాచారిగారు వారి జాబితాను ఇచ్చిరిగాని సెంట్రల్ స్టేషనులో పానమంతరావుగారు మీకు జాబితాలను ఇవ్వలేదు మీమానంలో ప పుతామని వారు మీకు వాగ్దానము చేసినారుగాని దానిని నిలుపుకొనలేక పోయినారు. 24 తేదీ 12 గం లా పల జామీనేషన్లు స్వీకరించవలసి ఉన్నదిగావున 23 వ మీరు వచ్చెదమని తెలిపినారు మీతో ప్రాథమిక భ్యుల జాబితాను తెచ్చెదమనినారు 22 వ తేదీన మీకు జామీనేషన్ల కొన గబడిన వ్యధి చాలదనీ వ్యవధిని పొడిగి చవలెనని జిల్లాకాంగ్రెసు కార్యదర్శి కాంగ్రెసు కార్యదర్శికి తంతి నిచ్చినారు

జామీనేషన్లు స్వీకరించేలోపల ప్రాథమిక సభ్యుల జాబితాల పరిశీలన కావలెననినూడా తెలిపినారు కాని శంకరరావుదేవ్ గారి నుంచి సమాధానం రాలేదు

సభ్యుల జాబితాల పరిశీలన

23 సాయంత్రం మీరు పట్నము చేరుకొనినారు వారాత్రి మీరు ఒక ప్రకటనను చేయుచు 25 మధ్యాహ్నం జామీనేషన్ల స్వీకరించెదమంటిరి ఈలోపల అర్హ ప్రాథమిక భ్యుల జాబితాల పరిశీలించెదమంటిరి

24 వ తేదీ ఉదయం ప్రభుత్వభవనంలో మనము సమావేశమై 50 డివిజన్లు 42 పంచాయతులు 5 పార్కిట్లుగల జాబితాలను కొంధింప బూనుకొంటిమి. ఆమోదనీయుల అన్నిపేర్లు సరిగా పంతకంలేనివి, వేలుముద్రలు లేనివి ఉపసంహారి చుకొనుటకు అన్నివర్గాలవారు అంగీకరించి, ఒప్పలదముపై పంతకములు పెట్టినారు మొదటి సర్కిల్ మొదటి డివిజన్ శోధనజరిగెను అం రా కాం కార్యాలయ భోతయారైన జాబితాలో 268 పేర్లు ఉన్నవని తెలుపబడెను కాని 283 పేర్లు ఉండెను కొన్ని పేర్లకు ఒకచేతితో పే పంతకములు ఉండెను అని కల్పితి పంతకములై ఉన్నవి ఒప్పందం సూత్ర ప్రకార నిజమైన పేర్లు 47 అని నిర్ధారణ అయ్యెను మిగతా కొట్టివేయబడెను అప్పటికి 12 గంటలయ్యెను రెండు గంటలకు సమావేశమై నిర్ణయి చుకొంటిమి హనుమ తిరావుగారు వారుచెప్పిన ప్రకారం అర్హ సమర్థసభ్యుల జాబితాలను తేలేదు ఎం. కె వి రెడ్డిగారి దగ్గర ఉన్నవనిరి రెండు గంటలకు తమతో తెచ్చెదమనిరి రెండుగంటలకు పు సమావేశమైతిమి

మీ వుత్తర్వుల ప్రకారము శ్రీ వి హనుమంతరావు అర్హతాసభ్యుల జాబితాలు తీసుకొనిరావలసి యుండెను అయన సుమారు 6-30 గంటలకు విడ్డులేకుండా వచ్చిరి మీరు అడిగినమీమట శ్రీ యం. కె. వి రెడ్డి గంటలో తీసుకొనివస్తారని చెప్పిరి. మీరు రెడ్డిగారికి ఫోనుచేయగ తెస్తామంటూ శ్రీ పి యస్ రెడ్డి (రిటర్నింగ్ ఆఫీసరు) వద్ద యున్నామనీ వారు తీసుకొని వస్తారని చెప్పిరి. ఈలోగ జాబితాలను నిశరము చేయుటకు ప్రాథమిక భ్యుల జాబితాలు మాడనివ్వబడినవి మిమ్ములను కోరియుంటిమి. శ్రీ పి యస్ రెడ్డి లిస్టులతో కూడ శ్రీ యం కె వి రెడ్డి వచ్చేవరకు వేచియుండమనిరి గత్యంతరము లేక వేచియుంటిమి.

24 తేదీ పాయంత్రం సుమారు 5-30 కు శ్రీ యం కె వి రెడ్డి శ్రీ ఎ యస్ రెడ్డి, కొన్ని సమర్థసభ్యుల ఫారములంటూ తీసుకొని వచ్చిరి జాబితాలులేవు మ ల వానివి జాబితా వ్రాయి చవలసి వచ్చిన శ్రీ భట్టా రాఘవాచారి వారి శిబ్బందితో ఈ పనికి అంగీకరించక ఫారముపై ఫారముకట్టి తరువాత కట్టనూరు ఇచ్చారు చాలమ ది తెల్లవారి 4-30 వరకు పనిచేయవలసి వచ్చింది జామీనేషనలు దాఖలుచేయుటకు ప్రతిపాదకులు, అనుమోదకులుగ వు డుటకు మాకు ఎల్లరకూ తృప్తికరముగ పరిశీలించుట అవసరమని భావించబడెను ఇ దుకు వ్యవధికావాలి తగిన వ్య ధినిస్తూ ఎన్నికలు వాయిదావేయవలసిందిగ కోరియుంటిమి కాని మీరు అంగీకరించలేదు లోగడ నిరయి చిన కార్యక్రమము సమాధానించి జామీనేషనలు దాఖలు చేయగోరిరి

జాబితాలను నిశరం చేయవలసిన అవసరం

గతరాత్రి 1 గంటకు మాకు విజ్ఞప్తిని ఇచ్చిన దరిమిలా నేటిఉదయం మరల కలుసుకున్నాము నిన్నంతా గడచిన రాత్రి మీరు కూడ మా తో కూర్చొని పనిచేసిరి ఇవ్వాళ ఉదయం కూర్చున్నాము కాని ప్రయోజనం లేకపోయిది అసాధ్యవిషయమునకై ప్రయత్నించుచున్నట్లు వున్నది అర్హతాసభ్యుల ప్రాథమిక సభ్యుల జాబితాలు సరిచేయవలసియున్నది జాబితాలను సరిచేయవలసి వ

రేడియో

జూన్ 29 గురువారం

విజయవాడ

ఉ॥ 7 0 వార్తలు. 7 15 శ్రీ. విశ్వేశ్వర శాస్త్రి వీణ. 8-15 క్లారినెట్ కేలుపు నిలయ విద్వాంసుడు. 8-30 శ్రీ పిళ్ళ సత్యనారాయణ. 1 0 తిరువెంగళం పి. సుబ్రహ్మణ్య పిళ్ళై జాగవ్వరం రికార్డులు 1-50 వార్తలు 2-0 కథాంబిక నిలయవిద్వాంసుడు. 2-15 హిందీపాఠం 5-30 శ్రీ పిళ్ళ సత్యనారాయణ 6 20 గీతమంజరి రికార్డులు 6 30 గ్రామస్థుల కార్యక్రమం 7 0 వార్తలు. 7 15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 శాస్త్రీయ రికార్డులు. 7 45 మానవికాస్త్ర పరిశోధన వ్యక్తిగత సిద్ధాంతీకరణ డా॥ టి. ఎస్ పాలన్ ప్రసంగం 8-0 శ్రీధరా: సంస్కృత రూపకం రచన "శాపవలోళ్ళ" 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8 30 కల్పలత శ్రీకలల కోకిలపాటలు రికార్డులు. 8-15 అల్లాబకరీం జూన్ 8 9 30 శ్రీ. విశ్వేశ్వరశాస్త్రి వీణ.

మద్రాసు (ఎ)

7-స్వాగతము 7-30 ఎస్ ఆర్ రంగాచారి 7-45 8-15 ఉదయం సంగీతము (రి) 8-30 (ఎ) బాలా 12 30 రాజా, కారవ 1 (బి) బాలా. 1-50 సినిమా రికార్డులు 2 10 (బి) బాలా 2 30 (బి) బాలా 4 (బి) బాలా 5-30 పి. పి. నరేశన్ 6 20 తిరుప్పత్తూర్ భాగ్యలక్ష్మి. 7-క్లారినెట్: నిలయ విద్వాంసుడు 7-45 (బి) బాలా 8-15 కాగం. కాగం కల్లపి 8-45 (బి) బాలా 10-పాశ్చాత్య సంగీతం (రి).

మద్రాసు (బి)

7 బాలా 7 15 విజయలక్ష్మి (రి) 7 30 (ఎ) బాలా 8-30 ఎ. సుబ్బయ్య, వయొలిన్ 12 కార్నాటక కార్యక్రమం 12-30 (ఎ) బాలా 1 మహిళాసంఘం 1-30 (ఎ) బాలా 1 40 సినిమా పాటలు (రి) 1-50 బాలా 2 ట్రిప్లికేన్ నిలయవిద్వాంసుడు. 2-30 ఎస్. వెంకట్రామన్, ఎస్ శ్రీనివాసన్ వీణాయుగళం. 4 ఎస్. గణేశన్ 4-30 (ఎ) బాలా 5-30 (ఎ) బాలా. 6-30 పాశ్చాత్య సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7 వార్తలు. 7 15 గ్రామస్థుల కార్యక్రమం 7 30 కంభమిరుత్ కనకరావు వెంకట్రావు 7-45 గీత మంజరి (రి) శ్రీ ఆంధ్రదేశీయనృత్యగాయనం. 8-15 (ఎ) బాలా 9 45 వేణుయుగళం నిలయ విద్వాంసుడు. 10 సినిమా సంగీతం (రి)

హైద్రాబాద

7-0 వార్తలు 7-15 ఎస్. ఎస్ సుబ్రహ్మణ్యం 7-40 హిందీపాఠం 8 30 ఖ్యాల్ తుమ్రీ పద్మాగోఖలే 9 పద్మాగోఖలే-రేడియో ఆర్కెస్ట్రా 12-30 ముఖాచి శాస్త్రీయ సంగీతం (రి) 1-0 వార్తలు (రి) 1 10 శ్రీ పద్మాగోఖలే (రి) 1-50 వార్తలు. 5-0 పద్మాగోఖలే శాస్త్రీయ సంగీతము 5-20 వయొలిన్ పద్మాగోఖలే 5-30 డొమింగో 5-30 స్త్రీల కార్యక్రమం మహ్మద్ బేగ్ 6-30 గ్రామసీమ 7 15 గ్రామసీమ 8-15 ప్రస్తుత వార్తలు 8 30 ఎస్. ఎస్ సుబ్రహ్మణ్యం వీణ 9 వీణా శాస్త్రీయ సంగీతం. 9 45 పద్మాగోఖలే శాస్త్రీయ సంగీతం.

ఖద్దరు ప్రణాళికపై అభిప్రాయ భేదం

ప్రభుత్వం, చరఖా సంఘములమధ్య

మదరాసు, జూన్ 26 ఖాదీ అభివృద్ధి ప్రణాళిక క్రింద ఖద్దరు స్వావలంబన ప్రణాళికను విరమించుకోవలసి వుత్పత్తిని పెంచి ఖద్దరును విరివిగ ప్రజలకు అందుబాటులోనికి తెచ్చుటకు మదరాసు ప్రభుత్వమువారు సంకల్పించి యున్నారని గ్రామోద్ధరణ మంత్రి శ్రీ వి పరమేశ్వరన్ నేడు విలేఖరులతో చెప్పారు

ఈ ప్రణాళిక అమలు జరుపుటలో ప్రభుత్వముతో కూడి రాజాలమని అఖిలభారత చరఖా సంఘమువారి నిర్ణయాభిలషితముగ ఏర్పడిన పరిస్థితి వివరించుచు మంత్రిగారు పైవిధముగ చెప్పారు ఈ ఫిర్కాలలో వుత్పత్తిఅయిన ఖద్దరు అంటనే విక్రయము కావలెనని వుత్పత్తి అంతా ఫిర్కాలలోనే విక్రయము అయ్యేందుకు వీలుగ ఈ ఫిర్కాలలోనికి మిల్లువస్త్రముల దిగుమతిని నిషేధించవలెనని ఇంగ్లీషులవల ఖద్దరును బయటకు ఎగుమతి చేయవలసిన అవసరము వుండదని ఆ చరఖా సంఘమువారు కోరుచుండిరి ఖద్దరు ఎగుమతిని అనుమతించుటవలన రూపాయి విలువ ఖాదీకి ఒక చిలపనూలు ఇవ్వవలెనను షరతు వుల్లంఘిం అవుతున్నదని చరఖాసంఘమువారనిరి

రాష్ట్రాంగము క్రింద మిల్లువస్త్రముల దిగుమతిని నిషేధించుటకు వీలులేదని కూడ మంత్రిగారు చెప్పారు. నూలు ఇవ్వవలెనను నిబంధనను ఖచ్చితముగ అమలు జరిపిన ఖద్దరు వుత్పత్తిని అధికముచేసి ప్రచారము చేయుటకు వీలు లేదనిరి

పూర్వము చరఖాసంఘమువారు నిర్వహించే కేంద్రములకు వారి కిచ్చి చేయుట కన్నా కొత్త కేంద్రములను ఏర్పాటుచేసి ఖద్దరు ప్రణాళికను అమలుజరుపుటకున్నూ ప్రభుత్వము నిశ్చయించినదనిరి.

ఖద్దరు అభివృద్ధి ప్రచారములకు ఒక ప్రణాళికను తయారు చేయవలసిందని ఖాదీ అభివృద్ధి సరును కోరినట్లు మంత్రిగారు చెల్లడించిరి

అనంతపురం జిల్లాలో ఈ యేడు క్షామం రాదని కలెక్టరు అభయం

ఆహార పరిస్థితిపై పత్రికా ప్రతినిధులతో గోష్ఠి

అనంతపురం జూన్ 26 : గడచిన పంట సంవత్సరములకంటె ఈ యేడు ఆహార ధాన్యముల పంటలు, వ్యాపారధాన్యముల పంటలు పూనుపడి విస్తీర్ణము అధికమయినది కుంగారి జాబులకూడ నకాలమున పడి కొన్ని కొన్ని చెరువులకు నీళ్లు ఇచ్చినందువల్ల ఈ సంవత్సరము జిల్లాలో పంటలు బాగుగనుండవచ్చును కాబట్టి పరిస్థితి ఏర్పడదని ఊహించవచ్చునని ఈ జిల్లాకలెక్టరు సి. వి. కృష్ణారావుగారి నేడు విలేఖరులతో ప్రసంగిస్తూ తెలిపారు. పంటలకొరకు తేనట్లు ఎరువులు కావలసి వచ్చినప్పుడు అలాగుకు చేయక అగ్రికల్చర్ ఆఫీసరుకు తెలియపరచి నివారణ పొందవచ్చునని, వారివద్ద కావలసినన్ని సుంకులు, ఎరువులు నీటిపంపులు వున్నవనియు, రైతులు అశ్రద్ధచేయకూడనీ వారు సూచించారు,

కొత్త ఉత్తరువుమేరకు ఈ జిల్లానుండి 5400 టన్నుల నియ్యము, 3000 టన్నుల మిల్లెట్లు సేకరించవలసివున్నది. ఇందులో 2500 టన్నుల నియ్యము 4050 టన్నుల మిల్లెట్లు సేకరి పడి 2500 టన్నుల మిల్లెట్లు ఇతరత్రా కదాలైనవి. ప్రస్తుతము 1468 టన్నుల నియ్యము, 28 టన్నుల మైదా 21 టన్నుల గోధుమ 364 టన్నుల మిల్లెట్లు నిలువ గలవు. నియ్యము 7 వారములకు, గోధుమలు 6 వారములకు సరిపోవును, గాని అలాటు చేయబడిన 1000 టన్నుల నియ్యము 300 టన్నుల గోధుమలు ఇంకా రావలసివున్నవి గాన అది చేరినచో ధాన్యపు పరిస్థితి చక్కగ వున్నదనియే చెప్పవచ్చును, మైదా నిలువ లేదు అని వారు తెలిపారు.

నియ్యము కేవలమాత్రం ఒక కొన్ను తగ్గించబడినది కేవలం కష్టులేదిగాని నిర్బంధముగా తీసికొనకలేదను కట్టడిలేదు అవసరమునుబట్టి పట్టిలలో నియ్యములేకుండా ఇతర తగ్గించుటకు కలెక్టరుకు అధికార మివ్వబడినది.

కోనేరుగూడెం చాలినంతనిలువరయున్నది ధర విషయమున తప్ప మిగిలిన నిబంధన అన్నియు తొలగింపబడినవి. పత్రికకు పంపిణీ జరుగునట్లును, కృత్రిమకొరత కల్పించబడ కుండ గమనించుటకును వీలుగ అమ్మకమువారులకు రైతులు కలిగియుండవలెనను నిబంధనకలదు.

బుట్టాయగూడెంలో దొంగనోట్ల తయారీ

నోట్లు అచ్చుయంత్రం పోలీసుల స్వాధీనం

5 గురి అరెస్టు

కాకినాడ, జూన్ 26 : బుట్టాయగూడెం గ్రామంలో దొంగనోట్లు అచ్చు తీస్తున్నారని తెలిసి పోలీసువారు అక్కడికి వెళ్లి ఒక్కొక్క అచ్చు చేసినవి కొన్ని, రెండు వుల అచ్చు చేసినవి కొన్ని మొత్తం పాలా నోట్లను అచ్చు మిషనును పోలీసు స్వాధీనము చేసుకొన్నట్లు తెలిసింది ఈ వార్త స్థానిక పోలీసు సేమముకు కాకినాడ సర్కిల్ యిన్స్పెక్టరుగారు అచ్చటకు వెళ్లారు. పోలీసు దర్యాప్తు జరుగుతున్నది. (స్వ వి.)

కాశ్మీర్ మధ్యవర్తి సైనిక సలహాదారు రాక

బొంబాయి, జూన్ 26 కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్కు సైనిక సలహాదారుగా నియమితులైన జనరల్ సి హాడ్జెస్ ఈ వేళ విమానంమీద ఇక్కడికి వచ్చారు రేపు వీరు ఢిల్లీకి వెడుతున్నారు

అగ్నేయాసియాలో విషన్స్కీ పదవా?

లండన్, జూన్ 27 : మే 20 వ తేదీ నుంచి అంద్రేవిషన్స్కీ మాస్కోలో కనపడటంలేదు, అయన ప్రస్తుతం అగ్నేయ ఆసియాలో ఎక్కడో మకాము చేసి ఉండినాడని అనకు టున్నారు.

రష్యన్ మూర్ప్రాచ్యవేదాని అయిన మార్షల్ మాలినోవ్స్కీ మ మాలియాలో అమూర్ నదిమీద ఉన్న తన కార్యాలయంలో కీలకసమావేశాలు జరియా యుద్ధి పరిణామాలను అర్థంచేసి వెయ్యిళ్లతో కనిపెడుతున్నాడు (గ్లోబ్)

మండలి తీర్మానానికి బ్రిటన్ ఆమోదం

(1-వ పేజీ తరువాయి)

యూనైటెడ్ నేషన్స్ పేలమంది దూరా ఉన్నారు. దక్షిణకొరియాలో కమ్యూనిస్టు శిక్షితమైన సైనికబలాలు ఒకటి సిద్ధంగా ఉన్నదనటానికి సందేహం లేదు.

ఈ మధ్య దక్షిణ కొరియాలో కమ్యూనిస్టు కుట్ర ఒకటి బైటపడి, 87 మంది సైనికాధికారులను 63 మంది పౌరులను, కుట్రలో సంబంధం ఉన్నదని తెలిసి, ప్రభుత్వం అరెస్టు చేసింది. కొరియా విషయంలో అమెరికా పీఠర్య తీసుకున్నా బ్రిటన్ వత్తాసిస్తుందని అనుకుంటున్నారు. అయితే, అమెరికాగాని కమ్యూనిస్టు కొరియా యుద్ధంలో ప్రత్యక్షంగా పోరాడుతుంటే బ్రిటన్ పరోక్షంగా పోరాడుతుంటే తీరాలని అభిప్రాయపడుతున్నారు.

కొరియా యుద్ధం మూలంగా జపాను సంధి ఒడబడినట్లు ప్రాముఖ్యం హెచ్చుతున్నదన్న సూచనకు సమాధానంచెబుతూ స్టేట్ మంత్రి కెనెత్ యంగర్ అమెరికా సూచించే పద్ధతిలోనే తప్ప జపాను సంధి ఒడంబడిక సాధ్యంకాదనీ ఈ ఒడంబడిక శాంతిస్థాపనకంత అవసరమైనప్పటికీ బ్రిటను స్వతంత్రంగా వ్యవహరించే అవకాశ లేదనీ జపాను దురాక్రమణ గురించేగాక జపానుపై దురాక్రమణ గురించికూడా ఆలోచించి చాలనీ ఆ ప్రాంతంలోని రక్షణ పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉన్నదీ గత 2 రోజుల వార్తలు ఋజువుచేస్తున్నవనీ అన్నాడు.

షూమన్ పథకంమీద కామన్సు చర్చ

లండన్ జూన్ 26. షూమన్ పథకంపట్ల బ్రిటిష్ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నేడు కామన్స్ సభలో ప్రతిపక్షుల తీవ్ర విమర్శలకు గురిఅయింది కన్జర్వేటివ్ లూ లిబరల్ పక్షులూ కలిసి ప్రభుత్వ వైఖరిని విమర్శించగా ప్రభుత్వం తరఫున క్రిప్స్ సమాధాన మిచ్చాడు.

కన్జర్వేటివ్ పక్ష ఉపనాయకుడు ఈడెన్ చర్చను ప్రారంభిస్తూ బ్రిటిష్ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని పారిస్ సంప్రదింపులలో పాల్గొనాలని హెచ్చరించాడు బ్రిటిష్పరిశీలకులు పాల్గొనకపోతే షూమన్ పథక విఫల కాక తప్పదనీ, అది విఫలమయితే అది న కుంచితమైన జాతీయవాదం తలఎత్తి పశ్చిమ యూరోపును కమ్యూనిస్టులహండి రక్షించటం కష్టమైపోతుందనీ ఈడెన్ అన్నాడు. ఇటువంటి పథకాన్ని ఏర్పాటుచేస్తే ప్రభుత్వమూ చేసి ఉంటే బ్రిటిష్ప్రభుత్వ వంటనే దానిని సమర్థించి ఉండేదని ఈడెన్ విమర్శించాడు.

కేవలి చర్చలో నర్సిల్, అట్లీలుకూడా పాల్గొంటారు.

విండ్సర్ ఆత్మకథ

(3-వ పేజీ తరువాయి)

వచ్చి స్వాగతం ఇచ్చారు బ్రిగా ప్రభువు ఈ దుర్గ రక్షకులకు వాయకత్వంవహించారు పూర్వం తాయన మా వాయనగారికి కార్యదర్శిగా వుండేవారు ఆయ ఆయన భార్యలు పన్ను వంట కెట్టుకొని ఆగస్టాగోపురం దగ్గరకు తీసుకుపోయారు ఇప్పటికే నేను విడిచివేయవలసిన గదులు వున్నాయి

ఇక నేను బ్రిటిష్ ప్రజలను ఉద్దేశించి అంతిమ అభిప్రాయ పూర్వకంగా ఇవ్వ దలచుకున్న సందేశాన్ని వినిపిం చ వలసివుంది రేడియో ప్రసారం ఏర్పాట్లన్నీ సరిగ్గా జరిగాయో లేదో చూడడానికి బి బి సి డైరెక్టర్ జనరల్ సర్ జాన్ రీత్ వచ్చారు నేను రేడియోద్వారా మాట్లాడటం చేత కాని వాణ్ణి కాకపోయినా బాగు తప్పందర్భంలో శాంతి ప్రాప్తిం అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు ఇటువంటి మర్యాదాదికాలన్నీ వదిలిన అనంతరం సర్ జాన్ రీత్ నన్ను రేడియో శ్రోతలకు పరిచయం చేసి మాట్లాడారు నేను తనసందేశాన్ని చదువుతున్నప్పుడు మాంట్గమరీ తప్ప మరొకరు నాతో వుండాలన్న భావం నాకు కల్గింది సర్ జాన్ను బయటకు పోయి కూర్చోవలసిందని కోరాను ఆయన బయటకు పోతూ తలుపు వేసి వెళ్లడం వల్ల అటునుపోతో, నా బూటు దేనికో వాటు కొట్టుకొని అయినప్రాణి శ్రోతలను ఆశ్చర్య నిమగ్నులను చేసిందని ఆతరువాత తెలిసింది.

ఉత్తర మద్రాసుకు కొత్త కళాశాల

త్యాగరాయ కాలేజికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

మదరాసు, జూన్ 27 ఫస్టుగ్రేడు కాలేజీలకు అనుబంధముగ నిలున్నన్ని సెకండరీకాలేజీలు వుండవలసిన అవసరమునుగురించి విద్యాశాఖ కోరేవారందరు నివేదికలు ఇచ్చి ఈ కాలేజీని పోషించవలసిన అవసరము గురించి ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా విన్నపాయంత్రం ఛాళలిపేటలో త్యాగరాయ కాలేజీని ప్రారంభించుచు పొక్కిచెప్పారు

కొత్త హైస్కూలు భవనములకు ప్రారంభోత్సవము చేయుచు కాలేజీ హైస్కూళ్ళలో ప్రవేశించకముందే విద్యార్థులు ఏమివలనికే మంచిదో నిర్ణయించుకున్న కళాశాల ప్రవేశచిక్కులు వుండవని విద్యామంత్రి శ్రీ కె మాధవమీనన్ అనిరి.

కళాశాల అధ్యక్షుడు శ్రీ సి. పార్థసారథి వాణుగారి స్వాగతమిచ్చుచూ ఇప్పటికే ఉన్న ఉపాధ్యాయులకు 270 సీట్లకు 247 విద్యార్థులు చేర్చుకొనబడినారనీ, కళాశాల స్థాపనకలవ ఉత్తర ముదరాసుకు కాలేజీ లేదనేలోటు తీరిందనిరి

కాలేజీస్థాపన చరిత్రనుగురించి కార్యదర్శి శ్రీ పి టి వెంకట్నరాయణెట్టి ని వేదికపై ప్రిన్సిపాల్ చదివిరి ప్రారంభదశలో కళాశాల సమ్మతితో పనిచేయవలసి వుండుటకుగాను 1½ లక్షల గ్రాంటుమొత్తముగ ఇచ్చివలసినదని కోరిరి

హాలు నిర్మాణమునకు విరాళములిచ్చిన శ్రీ పాన్నేరి శ్రీరాములు చెట్టిగారికి కండువా మర్చి చిత్రపటి ఉపాధి దేశికర్ పాటకర్చేరీల వల్లరు 60 వేలు శ్రీకళాభూషణ అయ్యంగార్ రు 10 వేలు శ్రీముప్పన అంకయ్యగారు 15 వేలు విరాళమిచ్చిరనిరి. వర్తకులు శ్రీకుప్పస్వామి నాయకర్ 25 వేలు విరాళమిచ్చెదమని వాగ్దానముచేశారట్లు వెల్లడించిరి దీని అభాగ చేసుకొని కళాశాల స్థాపనకు అనుమతించవలెనని విద్యా విద్యాలయమును కోరితిమనిరి వారు అంగీకరించిన దుకు సంతసము లర్పించిరి

పాలకవర్గ సభ్యుడు శ్రీ సి కి మునుస్వామి చెట్టి 1949 50 వ II ము హైస్కూలు విశేదికను ప్రమర్పించిరి

శ్రీ పుమ్మిడి శ్రీరాములుచెట్టి రేడియో బహూకరించిరి ముఖ్యమంత్రి రేడియోను మీట ప్రారంభించిరి.

ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజా ఇంతవరకు లేని ఉన్నత విద్యాపాఠ్యమును ఉత్తరముదరాసుకు కలుగచేయుం కాలేజీ ప్రారంభించట తమకెంతయో సంతోషము గా యున్నదనిరి

నగరములో చేతుబడికల కటుంబమువారి పేరస్థాపి చబడిన ఈ కాలేజీ ఈప్రాంతము ప్రజలకు లాభముగ ఉపయోగముగ వుండగలదు వ ఘనసేవకు పేరుబడిన పిట్టు త్యాగరాయ పోదరులచే ప్రారంభించబడిన ఈ సంస్థ విద్య విజ్ఞానమును వెదజల్లుచు అవంద్రార్కము వెలయ వలెననిరి

ముఖ్యమంత్రి కళాశాల స్థాపనకు విరాళములిచ్చి లోసాయము చేసినవారిని అభినందించుచు బాధ్యతత్వమునకు శ్రీ రిపా దిన ఈ దేశములో అపూర్వఅవకాశము అన్నవనిరి ఈ వ స్థను స్థాపించినవారి ఆశయముల నిర్వహణకు వారి అడుగుజాడలలో నడిచెదరని ఆశించుచున్నాను విద్యాదానము పవిత్రమైనదని ఎ చే బాతలందరూ ఉదారముగ విరాళములఇచ్చి ఈ కళాశాలను ప్రోత్సహించవలెను

ఈకళాశాల విద్యవిజ్ఞాన కేంద్రమై అదర్శవ్యవస్థగ పు ఉదవలెను విద్యాపిపాస ఎక్కువగయున్న తరుణములో కాలేజీ స్థాపించబడుచున్నది ఫస్టుగ్రేడు కాలేజీలకు అనుబంధముగ కాక డిగ్రీ కళాశాలలు అవసరమైనప్పుడు ఇది ఏర్పాటు అవుచున్నది.

కాలేజీలో చదువు విద్యార్థులకు విద్యాభ్యాసమేగాక క్రమశిక్షణ, శీలమునకు కట్టుదిట్టములు చేయవలెనని కోరుతున్నానని

అన తన శ్రీ యు శ్రీరాములు చెట్టి మదరాసు గవర్నరు ఎ రామస్వామిమొదలియార్ డాక్టర్ రాజన్ ధర్మప్రకాశం డి. యా రెడ్డి సి ఆర్ రెడ్డి ఓ పుల్లారెడ్డి సి పి. రామస్వామిఅయ్యర్ ప్రభృతులు ప ఎన సందేశములను చదివిరి

హైస్కూల్ భవన ప్రారంభోత్సవము

శ్రీ కె మాధవమీనన్ హైస్కూలు నూతన భవనము నకు ప్రారంభోత్సవము చేయుచు కళాశాలనిమిత్తము అరువెల్లో భవనము కటబడినదనిరి ధనముకొరకుచేసిన విజ్ఞప్తి గురించి చెప్పుచూ కాలేజీ ధనము లిగపు అలవాట్లు ప్రచారములో వుంటేనే బాగుండునని చెప్పిరి ముఖ్యమంత్రి దేశములో దాతలకు కొరవలేదనిరి. కనుక విజ్ఞప్తి ఊరికేపోదనిరి ప్రతి ఒక్కరు, లెక్కలు పి జి స్థాయి గూ పు కాలాలను పటవలన అమూల్యమైన కాలము వ్రమ వృథా అవుతున్నదనిరి

శ్రీమతి కుట్టిమాళమ్మ హైస్కూలు విద్యార్థులకు బహుమతి ప్రదానము చేసిరి

శ్రీ దండపాటి దేశికర్ గానముతో ఉత్సవము ముగిసెను.

ఒక పోలీసుపై మరొక పోలీసు తుపాకికాల్పు

డోర్నకల్ వద్ద జరిగిన సంఘటన

వరంగల్ జూన్ 26 డోర్నకల్ పోలీసు స్టేషను వద్ద ఈనెల 19 వ తేదీన హైదరాబాదు పైన్యం లోని ఒకదళాధిపతి పోయుధ సైనికులకు కాపలాగా ఉంచాడు. దీనితో ప్రజలు చాల సంతృప్తులై వున్నారు.

భోగట్టాచేయగా-అ గయ్య వారయ్య అనే ఇద్దరు కానిస్టేబిల్సు అమ్మపాలెగ్రామంలోనికి డోర్నకల్ తిరిగివస్తూ వారిలో పోట్లాడుకున్నారని, అందొకడు రెండవవాణ్ణి రైఫిల్తో కాల్చాడనీ, అతనికి తీవ్ర గాయాలు అయినవనీ తెలిసింది ఇతన్ని వరంగల్ ఆస్పత్రికి చాల ప్రమాదస్థితిలో చేర్చారు. ఆ ప్రాంతంలో మిలిటరీవారు తనిఖీలు తీసుకుంటున్నారు. (స్వ వి)

కృత్తివెంటి వెంకటేశ్వరరావు అరెస్టు

ఏలూరు జూన్ 26 ఇనకళ ప్రజాశక్తి ప్రెస్లో పనిచేస్తూ డిన కృష్ణాజిల్లా పెదగొల్లపాలెం వాస్తవ్యుడు కృత్తివెంటి వెంకటేశ్వర రావును నిన్న శుక్రవారంనాడు స్థానిక పరిక్షిలిస్ స్పెక్టరు సి ఎస్ శర్మ గారు సబిన్స్పెక్టర్లు పి శ్రీరామారావు మహమ్మద్ హిస్సాముద్దీన్ గార్లు పోలీసు తో పాటపర్రులో అరెస్టుచేశారు. ఇతడు ఆ పార్టీ ప్రముఖులలో ఒకడనీ చాలాకాలంగా పోలీసులకు కనపడకుండా తిరుగుతున్నాడనీ తెలిసింది.

హైద్రాబాదు పత్రికా సలహా సంఘం నుండి రాజీనామాలు

సికింద్రాబాదు జూన్ 25 హైదరాబాదు ప్రభుత్వం ఇనీవల జారీచేసి స్థాపించిన పత్రికా సలహా సంఘంలోని పలువురు సభ్యులు రాజీనామా చేశారని తెలుస్తున్నది. అఖిల హైదరాబాదు పత్రికారచయితల మహా సభ ఈ మధ్య ఒక తీర్మానం చేస్తూ పై సలహా సంఘాన్ని తమతో సంప్రదించి పునర్వ్యవస్థీకరించాలని ఒత్తిడి చేసింది దీని కనుగుణంగా రాజీనామా లివ్వటం జరిగిందనీ తెలిసింది.

రాష్ట్రంలో ప్రజారోగ్యం

చెన్నపట్నం, జూన్ 26. జూన్ 17 తేదీతో అంతమైన వారంలో చెన్నరాజ్యంలో కలరా, మశూచికము, పైత్య వ్యాధుల ప్రాబల్యము యీవిధముగానుండెను కలరా వ్యాధి చెల్లూరులో ఉధృతముగా నుండి 155 కేసులలో 69 చావులు సంభవించెను. 10 జిల్లాలలో 10 కి తక్కువగా కేసులు సంభవించినవి. మశూచికము కేసులు విశాఖపట్నంలో ఎక్కువైనవి. చెంగల్పట్టు, కుడ్డుర అనంతపూరు, చిత్తూరు మలబారులలో కొద్దిగా హెచ్చినవి. నంటూరు, ఉత్తర ఆర్కాడు, సేలంజిల్లాలలో కొంచెం తగ్గినవి. మదరాసులో యథాప్రకారం ఉండెను.

కాపలేసు

ఈ క్రింది స్థలములలో మా ఆంధ్ర పైనిక పవిత్ర వార "భారతి" మాసపత్రికలను వారి స్వంత కార్యాలయపై విక్రయించుటకు న్యూసు ఏజంట్లు కావలెను.

చెదన (కృష్ణా జిల్లా)
తిరువూరు (")
కోలారు (మైసూరు స్టేటు)
కందుకూరు (నెల్లూరు జిల్లా)

వివరములకు

మేనేజరు,
ఆంధ్రపత్రిక, జి టి మద్రాసు

ఉష్ణదేశాల్లో ఏళ్లతరబడి ఖ్యాతిగాంచింది —

కోట్లకొలది జనుల బాధ నివారిణి

తలనొప్పి, జ్వరము, పండ్లనొప్పి, వొళ్లునొప్పి, కీళ్లనొప్పి, మరియు నరముల నొప్పినుండి శీఘ్రనివృత్తి బాధపడువారందరికి అనాసిన్ శీఘ్రముగాను నిశ్చయముగాను బాధను తొలగించును ఎండువల్ల నవగా అనాసిన్‌లో నొప్పి అరికట్టు గుణములు గల ఫినాసిటిన్ క్విసైన్ కాఫీన్ సాలిసిలిక్ ఆసిడ్ గలవు మరియు యీ మాత్రలు ప్రతియొక్కటి అదుపాటులో గల బలము అమ్మబడుచున్నవి అదువల్ల నేడే "అనాసిన్"ను కొని, రేపటి వ్యాధులను ఎదుర్కొనుటకు సిద్ధపడుడు.

ప్యాకెటొకటికి
అణాలు రెండు
14 మాత్రల
ట్యూబులకు దు
50 మాత్రల
సీసాలందు
3 మాత్రల
ప్యాకెటుల దు.

ఇండియాలో తయారుచేయువారు:
జియో ఏమానర్సు అండ్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి కలకత్తా మదరాసు ఢిల్లీ
వైట్ హాల్ పార్మకల్ కంపెనీ న్యూయార్క్ యు యస్ ఏ వారివరమందు లైసెన్సు పొందబడినది.

చేతి పరిశ్రమ

అద్దములకు రసము వేయు పద్ధతి, ఫోటోలు పోపులు స్నో తయారు చేయు పద్ధతులు గల పుస్తకము ధర రూ 2—0—0 పారధి స్టూడియో అంబూరు (N A)

తారపాలిన్సు

మోటారు లారీలకు, టూరింగు సినీమాలకు తదితర ఉపయోగములకు కోరిన పొడవు వెడల్పులో క్రొత్తవి సప్లయి చేయుదుము పెనుపోతుల సూర్యనారాయణరావు, పామర్లకోట.

ప్రకటన

ఇంటి మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా సర్వే నెం 77 78-79/1 మి జూమలో 28 ఎకరముల 40 సెంట్లు విస్తీర్ణము గల ఇనాము భూమి, కృష్ణా జిల్లా నందిగామ తాలూకా "బుత్తినపాడు" గ్రామంలో మూమ్మగారైన లేటు అదిరాజు వెంకట్రావమ్మ గారి హక్కు భుక్తములలో వుండెను. ఆమెగారు మరణించిన తరువాత అదిరోజు జానకేశ్వరరావు, చట్టవిరుద్ధముగా అట్టి ఇనాము భూములను ఆక్రమించి వాటిని పక్కలవాగుపేట గ్రామ కాపురస్తులైన మాగంటి ముత్యయ్య కమారుడు రామయ్యకు క్రయముచేసి మార్చినెలలో ఎగ్రిమెంటు వ్రాసినట్లు మరియు యిటీవల క్రయదస్తావేజు రిజిస్టర్ చేయించుకున్నట్లు తెలియుచున్నది ధర్మశాస్త్ర ప్రకారము పై ఉదహరించిన ఇనాంభూములకు పేనే వారసురాలకు వారసత్వవిషయమై నాకు పై జానకేశ్వరరావుకు ఖమ్మంమెట్ట (పైజాం) జిల్లాకలెక్టరు ఆఫీసులో వ్యవహారము నడుచుచున్నది ఇట్టి వివాదగ్రస్తమైన భూమిని ఎవ్వరు క్రయం పొందకూడదు ఒక వేళ పదరు జానకేశ్వరరావు ప్రోత్సాహముతో ఎవరైన క్రయం పొందినప్పటికి అట్టి క్రయము లా ప్రకారము చెల్లనేరదు. పై విషయము లన్నియు తెలిసియు పదరు ఇనాం భూములను క్రయము పొందిన వారు యికముందు పొందబోవువారు నాకు అయ్యే కష్టనష్టములకు లా ప్రకారము బాధ్యులు కాగలరు ఇట్లు

శ్రీమతి పరిటాల లక్ష్మీనరసమ్మ, పక్కలవాగుపేట గ్రామం, కంచికచెర్ల పోస్టు నందిగామ తా (కృష్ణా)

కుష్ఠు * బొల్లి

బాగా పేరుమచ్చలు సెగ పవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితం జి. వి. రెడ్డి అండ్ కో, "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి.

కొరియా యుద్ధంవల్ల ప్రపంచ వాణిజ్యరంగంలో కల్లోలం

పశ్చిమ రాజ్యాల మార్కెట్లలో మాంద్యం

లండన్ జూన్ 26 "అత్యంతీయ వర్గాలు కొరియాయుద్ధాన్ని ఒక పెద్ద ప్రమాదగా పరిగణిస్తున్నారు కమ్యూనిస్టేతర దేశాలన్నిటితోను స్టాక్ మార్కెట్లలో మాంద్యం వచ్చింది బంగారు రుకుల మార్కెట్లు విజృంభించినవి" అని రాయిటర్ ఆర్థిక విలేఖరి సిడ్నీ కాంబెల్ తెలియజేస్తున్నాడు

ముఖ్యగా రబ్బర్ మార్కెట్ చాలవిపరీతంగా పెరిగిపోయినదని అతడు చెప్పాడు. ప్రపంచ రబ్బరు సప్లయి ఎంతో భాగం ఆగ్నేయాసియామీద ఆధారపడి ఉన్నది.

యుద్ధపరిశ్రమలకు గిరాకి

ప్రపంచము తటా స్టాక్ మార్కెట్లన్నీ దెబ్బతిన్నవికాని న్యూయార్క్ మార్కెట్లో విమానక పెనిలక్షేర్లూ టోక్యోలో భారీ రసాయన పరిశ్రమల షేర్లూ మాత్రం పెరిగినవి

హాంకాంగ్ బాంకాక్ బొంబాయి పారిస్ మార్కెట్లలో బంగార ధరలు చాలా పెరిగినట్లు తెలుస్తున్నది ఫ్రాన్స్ హోలాండ్ బెల్జియం, స్విట్జర్లాండ్ జర్మనీ స్టాక్ మార్కెట్లు దెబ్బతిన్నవి కొరియాలో కమూనిస్టులు జయిస్తే ఆగ్నేయాసియాలోని మిగిలిన ప్రాంతాలలో కూడా దాడి చేయ ప్రయత్నాలు జరగవచ్చునని జర్మన్ వాణిజ్య వర్గాలు భావిస్తున్నారు

జపాన్ బర్మలో దక్షిణాఫ్రికా బంగారు గనుల షేర్లు దెబ్బతిన్నవి

ఆగ్నేయాసియాలో అధికగా ఉత్పత్తి అయే తగరపుధరలు టన్నుకి 9 పౌన్లు (120 రూపాయిల పైన) పెరిగి ది

బొంబాయి స్టాక్ మార్కెట్

బొంబాయి జూన్ 26 నేడు బొంబాయి స్టాక్ మార్కెట్లో ధరలు ఈ కింది విధంగా ఉన్నవి:

స్టీల్స్ — తాతా (డిఫర్) 1642 12 0 తాతా (ఆర్డినరీ) 824 12-0 ఇండియన్ ఐరన్ 29-4 0; బెంగాల్ స్టీల్ 20-5 0

టెక్స్‌టైల్స్ —బాంబే డైయింగ్స్ 955 0 0 కోహినూర్ 283 8 0, స్వదేశీ 245 8 0, సెంట్రల్ ఇండియా 228

సింథెటిక్స్ కెమికల్స్ షేర్లమీద 11 రూపాయల డివిడెండు ఇవ్వబడినది బానిధర 208 పలుకుతున్నది.

ఇతరాలు.—బాంబే బర్మా 508 12 0 ఎసోసియేటెడ్ సిమెంట్ 158 12 0,

బొంబాయి మార్కెట్‌లో అవాంతర పరిస్థితి

లండన్, జూన్ 25 కొరియా యుద్ధం వల్ల బొంబాయి స్టాక్ మార్కెట్ చాలా దెబ్బతిన్నది బంగారు ధరలు కూడా పెరిగినవి బొంబాయి ప్రభుత్వంమార్కెట్‌లో అవాంతర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించింది అని రాయిటర్ ఆర్థిక విలేఖరి సిడ్నీ కాంబెల్ తెలియజేస్తున్నాడు

సింథియా 11 9 6, టెలాంగ్ షుగర్ 225, ప్రెమీర్ కన్‌స్ట్రక్షన్స్ 87 12 0.

మదరాసు ధరలు

మదరాసు జూన్ 27

బంగారు - బండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరణ 1 కి ఎవ్వర్డుబొమ్మ సేల్సు టాక్సుతోసహా రు. 76-8-0 పెట్లా బంగారు తులం 116-0-0 మూసబంగారు 114 8-0 సీమబడి తులం 100 కి (రెడి) 179-8-0 బెండి తులం 1-8 1-14 0.

వేరుసెనగ (581 పౌ 1 కి ఎక్సు కోస్తాగిడ్డంగులు (మెషీన్ - సేల్సుటాక్సుతో సహా) కోరమాండల్ రు 196 196-8-0 "కాంకేన్" 198 వేరుసెనగనూనె ఎక్సు పెల్లర్ (ఏవరేజ) విలో 8% యఫ్ యఫ్ ఎ రు. 891 2% రెడీ 892 8-0 జూలై 894 895 ఆగస్టు 896

పెరాయమాన (37 పౌన్లు కల పెబ్బా)ఒకటికి క్వింటాల్ రు. 87-8-9

ఆముదం

"నరసరావుపేట"	రు 280	285
"తిరుపత్తూర్"	రు 270	275

పంచదార

"పెలికుప్పము"	(2 అందరు)	89-7-5
"మన్‌హటాన్"	(2 అందరు)	92-18-0
"గోహట్టు"	(2 అందరు)	91 7 9
"సరయూ"	(2 అందరు)	91-0-6
"మజ్వలియా" (2 అందరు)	రు	91 18-8

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 28.

జూలై వాయిదా ధరలు

నేట్ ప్రారంభం	పౌ	82 60
,, ముగింపు	పౌ	82 67

గొల్లగూడెం దోపిడీ సందర్భంలో అరెస్టులు

ఇంకా నలుగురు పట్టుపడవలసి వున్నారు

ఏలూరు జూన్ 27 గొల్లగూడెంలో 15-న జరిగిన దోపిడి సందర్భంలో ఇంతవరకూ ఈ దినవ వారు అరెస్టు అయారు ఇట్టుమీద పలయ్య బూడిగర్ల రామారావు మన్నేటి సురత్నం, పరిపల్లి దేవదత్త వాసా సుబ్బారావు (సూరప్పగూడెం) వంబూరి లక్ష్మీడు (రామారావు గూడెం అగ్రహారం) కాలి పకయ్య మున్నా పోతురాజు (అప్పారావు పాలెం) వంబూరి చినలక్ష్మీడు (అబులగూడెం) తూదర పాం బయ్య (అప్పారావు పాలెం) పోలీసుల తిరుగబడి తుపాకి కాల్పుల వల్ల చనిపోయాడు

నేరల నాగభూషణం నున్నా అయ్యతి రామయ్య రెడ్డి కాలరాజు (అప్పారావు పాలెం) తలారి సుందరరావు (మట్టివారి గూడెం)ఇ కాపట్టు బడవలసివుంది (స్వ వి)

డా॥ తురగా లక్ష్మీనారాయణ ప్రజారోగ్యదైకరుగా నియామకం

డాక్టర్ టి లక్ష్మీనారాయణ యం బి బి యస్ డాక్టర్ ఆర్ సుబ్రహ్మణ్యం స్థానే జూలై 12 నడి ప్రజారోగ్య డైరెక్టరుగ నియమించబడిరి

డాక్టర్ ఆర్ అనంతంపిళ్ళై శ్రీ లక్ష్మీనారాయణకు బదులు డిప్యూటి డైరెక్టరుగ నియమి చబడిరి

తంజావూరు జిల్లా హెల్తుఆఫీసరు డాక్టర్ బి కె సుందరరాజు డా॥ అనంతపిళ్ళై స్థానే అసిస్టెంటు ప్రజారోగ్య డైరెక్టరుగ నియమించిరి

ఉద్యోగవార్తలు

మదరాసు జూన్ 27 ప్రజారోగ్యడైరెక్టరు శ్రీ ఆర్ సుబ్రహ్మణ్యం రిటైరుఅయ్యేరు దు జూలై 12 నుండి జాల్టుసెలలు శెలవు మంజూరు చేసిరి

శ్రీ సి పి ఫెర్నాండెజ్ స్థానే మదరాసు సర్కిల్ ఫాక్టరీల ఇన్‌స్పెక్టరు శ్రీ పి ఆర్ రెడ్డి జూలై 18 నుండి ఫాక్టరీల డిప్యూటి చీఫ్ ఇన్‌స్పెక్టరుగ నియమి చబడిరి

డాక్టరు వై సుబ్రహ్మణ్య బళ్లారి జిల్లా హెల్తుఆఫీసరుగ విడుదలైనప్పటిన డి పీజెన్సీ ప్రాంతముల పరిశీలనకు హెల్తుఆఫీసరుగ నియమి చబడిరి

డా॥ వై సుబ్రహ్మణ్య స్థానే డా॥ కె యస్ రామకృష్ణన్ బళ్లారి జిల్లా హెల్తుఆఫీసరుగ నియమి చిరి

పసపుపౌర్ణమి

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

మదరాసు జూన్ 27 జూలై మొదటి వారములో పసుపుపౌర్ణమి ఉత్సవమును శ్రద్ధతో జరపగోరుచు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా నేడు ఒక విజ్ఞప్తి చేశారు

విజ్ఞప్తిలో ఇంకనూ ఇట్లుచెప్పారు జూలై మొదటివారములో దేశము అంతటా పండుగ జరుగనున్నది ఈ వారములో అనేకవృత్తులు వారు నాశెదరు ఇన్నాళ్లుగ జరుగుచున్న ఆడవుల నాశనమువల్ల వాతావరణము, నదులలో నీటిసప్లయి వర్షాపాతము భూమి స్వభావము మారిపోయి ది క్రమముగ జరుగుతూ వచ్చిన ఈ మార్పులవలన రాష్ట్ర ఆర్థిక సాంఘిక స్వరూపమే మారి ది ఇప్పుడుకలవ ఇతరపనులకేకమునకు పనికివచ్చే వృక్షముల విలువను గుర్తించ గలుగుతున్నాము.

వృక్షములవలన ప్రత్యక్షలాభము పొందుటేగాక భారతదేశాంత మహారణ్యములు కొండలలో నేపుట్టి వస్తువిజ్ఞానమును విలువలను తెలుసుకొన తెలిగితెలిసి మహాపురాణములు, ఉపనిషద్‌లు ఆటవిక వాతావరణములోనే రచించబడినవి మన సంప్రదాయము చూస్తే అడవులతో సన్నిహిత సంబంధమున్నట్లు తెలియును. శివాజీ అడవులు కొండలమధ్య రణతంత్రము అభ్యసించుచున్నప్పుడు విజయనగర సామ్రాజ్యము అతివులమధ్య స్థాపించిరి

మన పూర్వీకులు వృక్షములవిలువ తెలుసుకొని సహస్రాబ్దియుగ చెట్లనాటి పెంచుతూ వచ్చిరి చరిత్రము బట్టగూడ అశోకచక్రవర్తి రోడ్లుప్రక్కన మర్రిచెట్లను వేయించినట్లు తెలుస్తుంది. అశ్రద్ధవల్లనూ, యుద్ధములవలన పెద్ద అడవులు నాశనమైనవి తత్ఫలితముగ కరదలు ఎక్కువై వర్షపాతముతగ్గి వాతావరణ స్థితి హీనమైనది.

మరల నేడు ఈ దోపిడీని అరికట్ట నిశ్చయించినాము గత రెండు వత్సరములనుండి స్వాతంత్ర్య ఉత్సవములలో చెట్లనునాటుతూ వున్నాము ఆగస్టులో నాటినచెట్లు ఏపుగ ఎదుగుటలేదని ఆసుభరములవల్ల తెలిసింది దేశం చాలచోట్ల వృక్షములు ఎదిగి దుర్తరుణం జరిగిన జూలై మొదటివారములో వనమహోత్సవము జరుపుటకు నిశ్చయించబడినది

ప్రజలందరు శ్రద్ధగ వనమహోత్సవములో పాల్గొనవలెనని ప్రజలకు విజ్ఞప్తిచేయుచున్నాను వ్యవసాయ అటవీశాఖ ఉద్యోగులు సహాయముచేయగలరు ప్రజల చెట్లనాటి జాగ్రత్తగ పెంచుచు వనమహోత్సవము ప్రజలు జరిపెదరని ఆశించుచున్నామని రి

వ్యవసాయ మంత్రి విజ్ఞప్తి

బాలకాలముగ అడవులపట్ల అశ్రద్ధవహించిన ఫలితముగ వరదలు భూమికోత పడిపోవుట, వర్షపాతము తగ్గుట వాతావరణము హీనమగుట మొదలగు విపరీత దుష్ఫలితములు కలిగినవి రాష్ట్రఆర్థిక, సాంఘిక స్వరూపమే మారిపోయింది. అడవుల పెంపకమునకు ప్రయత్నములు జరుగుచున్నవి. దేశమంతా సహకరించిన గాని యీ మహాకార్యమును సాధించుట సాధ్యముకాదు.

ఇండియా ప్రభుత్వము జూలై నెలలో కోటి వృక్షములు నాటవలెనని నిర్ణయించెను. ఈలెఖ్ఖ ప్రకారము మదరాసులో 40 లక్షల చెట్లు నాటవలసియున్నది మదరాసు ప్రజలు కోటాకు మించి వృక్షములు నాటెదరని ఆశించుచున్నాము రాష్ట్రములోని ప్రతి ఒక్కరు ఒక చెట్టునాటి పెంచే బాధ్యత వహించిన వనమహోత్సవము జయప్రదమైనట్లే

అడవులను పరిరక్షిస్తూ పాపభీతి మనవ అనభవించుచున్నాము ఈబాధ మన పక్కన సంక్రమించకుండా చెట్లునాటి దేశమును సౌభాగ్యవంతము చేయుదుము గాక

కార్పొరేషను కార్యక్రమం

చెన్నపట్నం జూన్ 26 మదరాసు కార్పొరేషనువారు వనమహోత్సవవారమున జూలై 1 వ తేదీను డి ఆచరి పదలచియున్నారు ఆ రోజున పార్కు 30 గం ముఖ్యమంత్రి శ్రీ పి యస్ కుమారస్వామి రాజాగారు రిప్పన్ భవనముల వెనుక కొత్తగా నిర్మింపబడిన ఉద్యానవనములో మొక్కను నాటి వనమహోత్సవమును ప్రారంభింతురు వ్యవసాయశాఖమంత్రి విద్యాశాఖ లా మంత్రులు కూడా వనమహోత్సవ కార్యక్రమందు పాల్గొనెదరు

కార్పొరేషనువారు కనీసం 10 వేలచెట్లను యీ వారంలో నాటుటకు ఉద్దేశించియున్నారు ఆఫీసులు స్కూలు వైద్యశాలలలో శిశు ఆరోగ్య కేంద్రముల ఆవరణలందు ఆటస్థలాలు స్మశానాలు మున్నగు స్థలములందు చెట్లు నాటబడును అల కార్యక్రమాయమైనవి యును నీడనొసగే చెట్లమొక్కలను అడుకొనులసిన ఎరువు కార్పొరేషనువారు ఉచితముగా నిచ్చెదరు

మౌలానా ఆజాద్‌గారు

న్యూఢిల్లీ జూన్ 27 భారత ప్రభుత్వ విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌గారు తాము కొత్తగా ప్రవేశించిన ఇన్లోతమడకగదిలో చికిత్సకుపక్కన నిన్న రాత్రి కాలంజారిపడ్డారు తూలపడటంలో ఎడమ చెయ్యి మణికట్టు బాగుగ విరిగింది డిశాలికు వేళ్లు వెలిదిరిగిపోయినవి వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తీసికెళ్లి ఎక్స్‌రే తీయించి కట్టు కట్టించి మళ్లీ ఇంటికి తీసుకొచ్చారు నిన్న రాత్రల్లా ఆయనకు నిద్రపట్టలేదు తుదకు సాయంత్రానికి బాధకొంచె తెమ్మదించింది అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఈవేళ మౌలానా ఆజాద్‌ను చూసివచ్చారు

వీధివీధి యుద్ధానికి సిద్ధపడమని ప్రజలకు దక్షిణకొరియా ప్రధాని ఉద్బోధ

1 కాలి తరువాయి

దక్షిణకొరియా రాజధానినుంచి టోకియోలోని దక్షిణకొరియా రాయబారికి చేరిన కట్టకడపటివార్త సేవూల్ పతనమే ఈ వార్త వచ్చినపిమ్మట టెలిఫోన్ సంబంధాలు పూర్తిగా తెగిపోయినవి సేవూల్‌లోని ప్రభుత్వము క్రులతో ఎవరితోనూ, టెలిఫోన్‌ద్వారా మాట్లాడలేక పోయినానని టోకియోలోని దక్షిణకొరియా రాయబారి చెప్పాడు

సేవూల్‌కు ఉత్తరంగా దక్షిణకొరియా సైన్యాల ప్రతిఘటన క్షీణిస్తున్నట్లు తొలి వార్త నిన్న సాయంకాలం టోకియోకు అందింది. సమితికొరియా కమిషన్‌లోని ఆస్ట్రేలియా సభ్యుడు, రాజధాని నగర బాహ్యరక్షణ శ్రేణి కూలిపోతున్నదని ఆకస్మికంగా నిన్న సాయంకాలం టోక్యోకు టెలిఫోన్‌వార్త పంపించాడు. పరిస్థితి ప్రమాదకరంగా విషమిస్తున్నదని కూడా హెచ్చరించాడు. ఈ హెచ్చరిక చేరిన వెంటనే ఉత్తరకొరియా సైన్యాలు టాంకులతోను శతఘ్నులతోను యుద్ధానుధనం శకలాలేని దక్షిణకొరియాకు చిచ్చి చెడాడుకొంటూ శీఘ్రవేగంతో పురోగమిస్తున్నట్లు వార్తలు పరంపరగా రావడం మొదలైంది. సాయంకాలానికల్లా సేవూల్‌లో శత్రుసైన్యాల కిరంగి మోతలు టెలిఫోన్‌ద్వారా స్పష్టంగా వినవచ్చినవి

ఉత్తరకొరియా విమానాలు ప్రతాంగా ఉండండి నగరం విడిచిపోవద్దు అని హెచ్చరిస్తూ కరపత్రాలు వెదజల్లినప్పటికి పాటిని లక్ష్యపెట్టకుండా నిన్న రోజంతా నగరవాసులు అసంఖ్యాకంగా రాజధాని నుండి పలాయనం పొగిశారు.

దక్షిణకొరియా సేనల ప్రతిఘటన

రాజధాని నగరంపై ఎత్తివస్తున్న ఉత్తరకొరియా సేనలను దక్షిణకొరియా సేనలు ధాటికి తట్టలా ప్రతిఘటించినవని, భీకరకత్తి కాల్పులను లెక్కచేయకుండా గూడా దక్షిణకొరియా దెందుక సైనికదళం ముందుకు విస్తరించి నగర శివార్లను రక్షించుటకు ప్రయత్నించిందని అధికారవర్గాలు తెలియజేస్తున్నవి దక్షిణకొరియా ఆత్మవిధ్వంసకదళాలు నిరంతరాయంగా చొచ్చుకొనివస్తున్న 30 టాంకులలో 12 ను ధ్వంసం చేశాయి సేవూల్‌కు తూర్పుగా 7 మైళ్ల దూరంలో ఉన్న కిపో విమానాశ్రయం ఉత్తరకొరియా సేనల వశమైనట్లే సమితి వార్త తెలియవచ్చింది.

దక్షిణకొరియాలోని అమెరికన్ సైనిక సలహాదారులు యుద్ధనిర్వహణ కలాపమంతా దక్షిణకొరియన్ల చేతుల్లో వదలి వెళ్లిపోతున్నట్లు అధికార పూర్వకంగా తెలియవచ్చింది ఈ సలహాదారుల పాధన సహకారాయత్తు దక్షిణకొరియాపరం చేయబడుతున్నది

కాపీ గట్టా ఉత్తర్యల సమరించి 10 యుద్ధ విమానాలను జపానునుంచి దక్షిణకొరియాకు పంపుతున్నట్లు వీటిని దక్షిణకొరియా విమాన దళాలే పట్టుకొని వెళ్లనున్నట్లు యిదాక టోకియోలో చెప్పడమైంది.

ఇక్కడ దక్షిణకొరియా నావలు 600 టన్నుల రష్యన్ నౌకను గతిరాత్రి ముంచివేసినట్లుద కొరియా ప్రభుత్వోద్యోగి చెప్పడం జరిగింది. ఈ నౌకను ముంచివేసినవార్త యదార్థమని అమెరికాలో ధృవపడలేదు ఈ నౌకలో 400 మంది ఉత్తరకొరియన్ గెరిల్లాలు దక్షిణకొరియాకు వస్తున్నారట

ఉభయపక్షుల బలాబలాలు

దక్షిణకొరియాపై దండెత్తివచ్చిన ఉత్తరకొరియా సైన్యాలు 100000 వరకు ఉండవచ్చునని అంచనా వేయబడింది దక్షిణకొరియా సైన్యాలను ఖ్యాతి 95 వేలు దండెత్తివచ్చిన సైన్యంలో కొంతమంది తీరిన యోధులున్నారు గత యుద్ధంలో గెరిల్లాలుగా జపానుపై పోరాడినవారే

ఉత్తరకొరియా హెచ్చరిక

ప్రజాసామాన్యమంతా తిరుగుబడి విప్లవకార్యక్రమము పూనుకోవాలని తిమ్మెదిరించినవారిని శత్రువులుగా పరిగణిస్తామని దక్షిణకొరియా ప్రజలకు ఉత్తరకొరియా అధికారులు హెచ్చరిక చేసినట్లు సమితి కొరియా కమిషన్ వెల్లడి చింది దక్షిణకొరియా సైన్యాలను నాశనం చేసివేయండని ఉత్తరకొరియా అధ్యక్షుడు ఉత్తరకొరియాప్రజలకు బ్రాడ్‌కాస్ట్‌ద్వారా ఉత్తర్వు చేశాడు

కొరియాకు జపాను నౌకలు

కొరియాకు జపాను నౌకలు వెళ్ళవచ్చునాని యేదైనా ప్రమాదం సంభవి చేయెడల ఆపూచీ అతా వాటిదేనని జనరల్ మెకార్థర్ జపాను ప్రభుత్వానికి చెప్పాడు కొరియాకు నౌకల రాకపోకలన్నీ నిలిపివేయవలసి దిగా జూలై 25 నే మెకార్థర్ ఉత్తర్వు చేశాడని యిప్పుడు యీ విధంగా కొంచెం వరి చదం క్యోడోవార్తాపత్ర ప్రకటి చింది

రెండు జపాన్ రవాణా నౌకలు రాత్రి పెయిజాన్‌కు బయలుదేరుతున్నవి బహుశః దక్షిణకొరియాను డి అమెరికన్ పౌరులను చేరవేయుటకు ఇవి ఉపయోగపడవచ్చు

యుద్ధానికి సంబంధించిన సైనిక సమాచారం పై అమెరికన్ అధికారులు సెన్సార్ నిబంధనలను ప్రయోగించారు దురాక్రమణదారులకు తోడ్పడని సమాచారమును మాత్రము విడుదలచేస్తామని మెకార్థర్ సమాచార కార్యాలయాధికారి ప్రకటి చాడు.

వాషింగ్టాన్‌లోని సమీపంలోకి ఎవరినీ రానివ్వడంలేదు. దక్షిణకొరియానుంచి వచ్చే అమెరికన్లను దింపుటకు, జపానునుంచి దక్షిణకొరియాకు అయుధాలను మందుగుండు సామగ్రిని ఎగుమతి చేయుటకు యీ రేవు ఉపయోగపడుతున్నది

ఉత్తర కొరియా ఆరోపణ

యుద్ధం ప్రారంభమైన తరువాత ప్రథమంగా ఉత్తర కొరియా సైనిక కార్యాలయం యీ దినవ ప్రకటనచేసినది

"దక్షిణ కొరియా తీలుబొమ్మ ప్రభుత్వ సైన్యాలు 38 వ అక్షాంశరేఖపైనున్న పరిహద్దు పాడుగునా ప్రారంభించిన దురాక్రమణ దాడిని ఉత్తర కొరియా సైన్యాలు భీకరంగా ప్రతిఘటించి దాడి అరికట్టగలిగాయి"

ప్రజాసైన్యం తోడ్పాటుతో, ఉత్తర కొరియా రిపబ్లిక్ రక్షణబలాలు, శత్రుసైన్యాలను తిరుగగొట్టవలసే గాకుండా పరిహద్దు దాటి దక్షిణకొరియాలో ఎదురు దండయాత్ర ప్రారంభించినవి" ఈ ప్రకటనను టాస్ వార్తా సంస్థ వెల్లడి చింది.

సమితికొరియా కమీషన్ హెచ్చరిక

దక్షిణకొరియా సైన్యాలు పరిహద్దుదాటి ఉత్తర కొరియాపై దాడిచేసినవని ఉత్తరకొరియా ప్రభుత్వం చేసిన ఆరోపణ శుద్ధ అబద్ధమని సమితి కొరియా కమిషన్ ప్రకటించింది. ఉత్తరకొరియా దండయాత్ర ప్రమాదకరంగా పరిణమించే అవకాశం ఉన్నదని కమిషన్ హెచ్చరించింది.

ఉత్తర కొరియా ముందుగా కాగా ఆలోచించి కట్టుదిట్టంగా పెద్దయెత్తునే యీదండయాత్ర ప్రారంభించి ఏని దక్షిణకొరియా సేనలు యుద్ధరంగమంతటా కేవలం ఆత్మరక్షణపోరాటం సాగిస్తున్నవని యితర స్వరలో యీ దండయాత్ర ముంచుకొని వస్తుందని తెలియక పోవుటచేత దక్షిణకొరియన్లు చాలాచికాకులైనారని కమిషన్, సమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలికి వర్తమానం పంపింది

దక్షిణకొరియాకున్న విమాన దళములుంటాకలసి 6 యుద్ధ విమానాలేనని యిని మొదటి దెబ్బలోనే పనికిమాలినవిగా చేయబడినవని కూడా కమిషన్ తెలియజేసింది. గత 48 గంటలలోను యుద్ధరంగంలో పరిస్థితులను స్వయంగా చూచి కమిషన్ యీ సమాచారాన్ని ట్రిగ్వేలికి పంపినట్లు తెలియవచ్చింది.

కమీషన్‌గతి ఏమౌతుంది?

ఐక్యరాజ్య సమితి కొరియన్ కమీషన్‌లోని 12 మంది సభ్యులు సెవూల్‌లో చిక్కుపడిపోవడం సంభవించవచ్చునని టోకియోలో అనుకొంటున్నారు.

ఉత్తర కొరియా మిలిటరీ కమిటీ

కొరియా ప్రజాతంత్ర రిపబ్లిక్ కౌన్సిల్, 7 గురు సభ్యులతో ఒక మిలిటరీ కమిటీని ఏర్పాటు చేయడమైందనీ, అధికారాలన్ని ఈ కమిటీ పరం చేయబడుతు దని, న్యూఢిల్లీ వార్తా సంస్థ ప్రకటి చింది.

"దక్షిణ కొరియా ప్రభుత్వం సేవూల్‌లోనే ఉన్నది"

అధ్యక్షుడు రీ ప్రకటన

టోక్యో జూన్ 27 దక్షిణ కొరియా ప్రభుత్వం ఇంకా సేవూల్‌లోనే ఉన్నదనీ, తమ సేనలు ఉత్తర కొరియా సేనలను 12 మైళ్లు అవతలకు తరిమివేసినవనీ దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్ రీ నేడు రేడియో టెలిఫోన్ ద్వారా ఇక్కడ ఉన్న తమప్రతినిధికి తెలియజేశారు.

దక్షిణ కొరియా ప్రభుత్వ రాజధానిని విడిచిపెట్టి దక్షిణానికి పారిపోయినదని జనరల్ మెకార్థర్ కార్యాలయం ప్రకటించిన కొన్ని గంటలకు రీ రేడియో టెలిఫోన్‌లో మాట్లాడాడట

దక్షిణ కొరియా సేనలు సేవూల్‌కు ఉత్తరంగా ఉన్న ఓంజిన్‌ను మళ్లీ ఆక్రమించుకున్నట్లు తెలుస్తున్నదని దక్షిణ కొరియా ప్రతినిధి తెలియజేశాడు.

నేటి ఉదయం దక్షిణ కొరియా ప్రభుత్వం పారిపోయినట్లు వార్తవచ్చిన కొంతసేపటికి సేవూల్ రేడియో మళ్లీ ప్రసారం చేస్తూ పరిస్థితులు కొంతవరకు సడ్డుగుపడ్డంవల్ల పలాయన కార్యక్రమం జాయిదా పడ్డదని వెల్లడి చింది

సేవూల్ మీద దాడిచేస్తున్న ఉత్తర కొరియా విమానాలలో మూడింటిని దక్షిణ కొరియాకు అమెరికా సప్లయిచేసిన విమానాలు కూల్చివేసినట్లు పారిపోయినప్పుడు జనం తెలియజేశారు.

చాంగ్ ప్రభుత్వ వైఖరి

సైఫీ, జూన్ 27 కొరియాలో యుద్ధ విరమణ జరగాలని ఐక్యరాజ్య సమితి ఉత్తర్వు చేసినందువల్ల కొనసాగించాలని దక్షిణకొరియాకు ఆయుధాలనూ, విమానాలనూ సేవలనూ పంపకూడదని కొనసాగించాలని ప్రభుత్వోద్యోగులు నేడిక్కడ వెల్లడించారు. తమసేవలను పంపే ఇంకా పరిస్థితులను క్లిష్టపరచటం తమకిష్ట లేదని వాళ్లు అన్నారు.

4 వేల మంది హతం

ఈ మూడు రోజుల పోరాటంలోనూ, ఎంతమంది హతులైనారో సరిగా తెలియదు గాని 4 వేల మంది హతులైనట్లు కొంత అంచనాపట్టి తెలుస్తున్నది.

7 ఉత్తర కొరియా విమానాల ధ్వంసం

టోకియో, జూన్ 27 నేడు సియోల్ పై జరిగిన విమానయుద్ధంలో 7 ఉత్తర కొరియా విమానాలు ధ్వంసం లేదా పక్షయిచేసినవని, కూల్చివేయబడినవని కొరియా వైమానిక దళాల ద్వారా తెలియవచ్చింది. జనరల్ మెకార్థర్ కార్యాలయాన్ని వార్తను ధృవపరచ కూడదు నిరాకరించింది

యుద్ధమొదలైనప్పుడు ఉత్తరకొరియా విమానాలు పాల్గొనడం విషయం కూడా స్థిరపడడంలేదు. కొరియా వైమానికులలో చాలామంది జపాన్ విమాన దళంలో పనిచేసి కొంతకాలం క్రితం గడించినవాళ్లు



శుభ్రతకు దైవత్వమునకు దగ్గర సంబంధము కలదు ఆదారవియమము తో శుభ్రముగా స్నానము చేయుటకు మనము పరిశుభ్రమైన సబ్బునే వాడవలెను సబ్బులో యేదో యు దనచ్చును కాని గోద్రెజ్ యొక్క అన్ని అందులెట్టుకు వలెనే గోద్రెజ్ చందనపు సబ్బులో గొప్ప స్వచ్ఛమయిన మేలైన మూలికా తైలములు ఎప్పెన్సులు ధారాళముగా వాడ దిన మనిషదమగు శుభ్రాన్ని కలియులేదు గోద్రెజ్ చందనపు సబ్బు స్వచ్ఛమైన సౌమ్యమైన చందనపు ముతో తయారుచేయ దినది అది హాయిగొల్పు చ మనోహరమగు మనవనగల మరుగుపు పుట చును మీగడ వలె యీ మూలికా తైలము మరుగు రోమకూపములను శుభ్రపర్చి చర్మమును మొహమువలె మనువుగా జేయును చందనము చేకూర్చును. గోద్రెజ్ వెజిటబుల్ చందనపు సబ్బు కు పెస్నానము తమ చిది వేరేక దా యని మనలో మనము ప్రశ్నించుకొని నిస్సందేహముగా సమాధానము చెప్పుకొనవచ్చును ఎందుచ నగా శరీరమే దేవాలయొక్క ఆలయము

Godrej Sandal

గోద్రెజ్ శాండల్
రిజిష్టర్డు (చందన)
టాయిలెట్ (సుగంధ) సబ్బులు

ఇతర చందనపు సబ్బులకంటె తక్కువ ఖరీదుతో ఎక్కువ మేలైన సబ్బు

గోద్రెజ్ సోప్సు లిమిటెడ్ మదరాసు: 164 గ్రాండ్ వే: కొచ్చిన్: 6/36 కర్వెటి.

Ed ted P nt d & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty St Madras


ప్రకాశ్ ప్రొడక్షన్సు వారి
"ముగటి రాత్రి"
టాకీ గేయములు
సంగీతము పెండ్యాల
కీర్తనలు తోలేటి జంపన
తీపి
శ్రీ కె శివరావు
N 28670
కలికాలపు వరము రహస్యం
శ్రీమతి జి. వరలక్ష్మి
శ్రీ కె శివరావు &
శ్రీ యం యస్ రామారావు
మనవిదేమో
శ్రీమతి జి. వరలక్ష్మి
N 28671
ఎదురు లేదిక
అళలు బాపి
శ్రీమతి జి. వరలక్ష్మి
N 28672
చెలియా
తగునా
శ్రీమతి జి వరలక్ష్మి &
శ్రీ కె శివరావు
N 28673
పన్నగ తిన్నగ
2 భాగములు
శ్రీ యం